



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 28, జనవరి 2025 | 16 పేజీలు



## ఉపాధి హామీ పనికి వెళ్తేనే..
# ఆత్మీయ భరోసా

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేయాలనుకున్న నాలుగు పథకాల అమలు సోమవారం ప్రారంభమైంది. గణతంత్ర దినోత్సవం రోజున పథకాలు ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఇచ్చిన మాట నిలుపుకున్నారు. పలు నియమ నిబంధనలు అమలు చేస్తూ పథకాల కొనసాగింపు ప్రారంభించారు. దీంతో గ్రామాల్లో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల వివరాలను ప్రకటించారు. అందుకు



ముఖ్యంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకము పొందాలంటే ముందుగా ఉపాధి పనులకు వెళ్లే కూలీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయనున్నారు. సంవత్సరానికి ఒక్కొక్క కూలికి 12 వేల రూపాయలు అందజేయనున్నారు. ఈ పథకాన్ని అర్హులకు అందించేందుకు గాను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు తీసుకుంటుంది. ఈ పథకానికి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 49,422 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ జిల్లాలో 15,485 దరఖాస్తులు, సూర్యాపేట జిల్లాలో 22,186 దరఖాస్తులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11,551 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను విచారించి లబ్ధిదారుల ఎంపిక చేయనున్నారు. 202324 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి హామీ

2లో..

- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 49,222 దరఖాస్తుల స్వీకరణ
- ప్రతిష్టాత్మక పథకాల అమలు ప్రారంభం
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 73 గ్రామాలు ఎంపిక
- పథకాల అమలుతో హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు




2లో..

## కునుకుపాటు లేకుండా..
# వడపోతలు

- గాడి తప్పుతున్న గ్రామ సభలు
- గందరగోళానికి గురౌతున్న లబ్ధిదారులు
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

భువనగిరి, ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో మహోన్నత లక్ష్యంతో సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుడుతున్నా క్షేత్ర స్థాయిలో అర్హులైన లబ్ద్దిదారులను ఎంపిక చేయడంలో అధికారులు కునుకుపాటు లేకుండా కుస్తీ పట్టాల్సిన దుస్థితి యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొంది. ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి అర్హులైన లబ్ద్దిదారులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తే నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో పాటు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద లబ్ద్దిదారులను ఎంపిక చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 17 మండలాల పరిధిలో గల 421 గ్రామ పంచాయతీలు, ఆరు మున్సిపాలిటీల్లో గ్రామ సభలు, వార్డుల సభలను నిర్వహించి ప్రజా పాలన పేరిట స్వీకరించిన ధరఖాస్తులతో పాటు రేషన్ కార్డుల

## జిల్లా పోలీస్ కార్యాలయం గ్రీవెన్స్ డేలో ఫిర్యాదుల పరిశీలన




జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను..
# పరిష్కరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 27

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. పాతబడిన



2లో..

## ఉపాధి పనులకు వెళ్తేనే.. ఆత్మీయ భరోసా

### (మొదటి పేజీ తరువాయి..)

పథకం పనులకు వెళ్లిన వారిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఆధార్ కార్డు అనుసంధానం కాని వారి వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. భూములు ఉన్న వారికి మాత్రం ఆత్మీయ భరోసా వర్తించదు. జాబ్ కార్డుతో ఆధార్ నెంబర్ లింక్ కానీ ఉపాధి హామీ కూలీల ఆధార్ బ్యాంకు ఖాతా ఐఎఫ్ఎస్సి మొబైల్ నెంబర్ లతోపాటు లబ్ధిదారుల్లో ఎవరైనా మరణించితే వారి వివరాలను తొలగించి ఆన్లైన్ నమోదు పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. నల్లగొండ జిల్లాలో 3,59,464 జాబ్ కార్డులో ఉండగా 7,64,232 మంది కూలీలు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 2,62,529 జాబ్ కార్డులు ఉండగా 5,70,964 మంది కూలీలు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,43,135 జాబ్ కార్డులు ఉండగా 2,63,438 మంది కూలీలు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి పనులకు వెళ్లిన కూలీలకు మాత్రమే ఆత్మీయ భరోసా వర్తిస్తుంది. సెంటు భూమి కూడా వ్యవసాయ కూలీలకు లేకుండా ఉండాలి. గుర్తించిన కూలీలకు మొదటి విడతగా 6000 వేల రూపాయలు ఆ తర్వాత మరో 6000 కూలీల ఖాతాల్లో జమ చేస్తారు. ఇది ఇలా ఉండగా ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాల అమలుకు గాను ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 73 గ్రామాలను అధికారులు ఎంపిక చేశారు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామాలు ఉండగా పథకాల అమలుకు గాను ముందుగా 33 గ్రామాలను ఎంపిక చేశారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలకు గాను 23 గ్రామాలను యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామాలకు గాను 17 గ్రామాలను మొదటి విడతగా ఎంపిక చేసి నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 73 మండలాల పరిధిలో 1747 గ్రామాలు ఉండగా 73 గ్రామాలను ఎంపిక చేశారు. పథకాలు అమలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి మండలంలో ఒక గ్రామం చొప్పున 100 నాలుగు పథకాలు అమలు చేయనున్నారు. పెద్ద మొత్తంలో వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్లలో క్రోడీకరించి అర్హులను గుర్తించి మార్చి వరకు ప్రక్రియను కొనసాగిస్తారు. నూతన రేషన్ కార్డుల జారిని తహసీల్దార్ రైతు భరోసా జాబితాను మండల వ్యవసాయ శాఖ అధికారి ఇందిరమ్మ రైతు భరోసాను ఏపీవో ఉపాధి హామీ శాఖ సిబ్బంది పరిశీలిస్తారు. సోమవారం నూతన పథకాల ప్రారంభోత్సవం పండుగ వాతావరణం లో నిర్వహించారు. పలుచోట్ల జాబితాలో తమ పేర్లు లేవని అర్హులైన వారు ఆందోళన కూడా చేపట్టారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేశారు. గ్రామ సభల్లో అధికారులను నిలదీసిన సందర్భాలు ఉన్నాయి. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో రైతు భరోసా కు 2,828 దరఖాస్తులు, ఆత్మీయ భరోసా కు 22,086 దరఖాస్తులు, రేషన్ కార్డులకు 23,798 దరఖాస్తులు, ఇందిరమ్మ గృహాలకు 28,225 దరఖాస్తులు నిర్వహించిన గ్రామ సభల్లో వచ్చాయి. ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు రావడం గమనించదగ్గ విషయం. గ్రామ సభల్లో చదివిన జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తులు చేసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తించేలా చూస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో దరఖాస్తులు చేసుకున్నారు. జాబితాలో పేర్లు వచ్చినవారు పథకాలు పొందడం ప్రారంభించారు. పథకాల అమలు సమర్థవంతంగా నిర్వహిస్తున్న అధికారులను ఆయా జిల్లాల కలెక్టర్లు అభినందిస్తున్నారు. పారదర్శకంగా పథకాల అమలు కొనసాగిస్తున్నారని కలెక్టర్లు పేర్కొన్నారు. రైతు భరోసా పైకం రైతుల ఖాతాల్లో జమ కావడం ప్రారంభం అవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ కావడంతో రానున్న నాలుగు సంవత్సరాలలో అర్హులందరికీ పథకాలు వర్తించేలా అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కునుకుపాటు లేకుండా వడపోతలు

### (మొదటి పేజీ తరువాయి..)

కోసం దరఖాస్తులు చేసుకున్న వివరాలతో పాటు సమగ్ర కుటుంబ సర్వేలో రేషన్ కార్డులు లేని కుటుంబ సభ్యుల వివరాలను చదివి వినిపించారే తప్పా ఏ ఒక్క లబ్ధిదారుడిని గ్రామ సభల్లో ఎంపిక చేయకుండా క్షేత్ర స్థాయి అధికారులు చేతులు దులుపుకున్నారు. తాము చదివిన జాబితాలో పేర్లు లేని నాలుగు పథకాల లబ్ధిదారులు తిరిగి నూతనంగా దరఖాస్తులు చేసుకోవాలని కుండ బద్దలు కొచ్చి చెప్పడం.. నిలువ నీడ లేని నిరుపేద కుటుంబాలు రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో పాటు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు దరఖాస్తులు చేసుకోవడంతో పాటు అధికారుల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2,69,295 దరఖాస్తులు నాలుగు పథకాల పేరిట ప్రజల నుంచి అధికారులు ఆర్జీలు స్వీకరించారు. అందులో సూర్యాపేట జిల్లా నుంచి 77,037 మంది, నల్లగొండ జిల్లా నుంచి 1,07644 మంది, యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి 74,614 మంది లబ్ధిదారులు నాలుగు పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. నిజమైన లబ్ధిదారులను గ్రామ సభల్లో ఎంపిక చేయాల్సిన క్షేత్ర స్థాయి అధికారులు స్పష్టమైన విధి విధానాలు లేకపోవడంతో దరఖాస్తులు చేసుకున్న జాబితా వివరాలను చదివి గ్రామ సభలను ముగించాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొంది. ఆగమేఘాల మీద మండలంలోని ఒక గ్రామాన్ని ప్రతిష్టాత్మకంగా పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేసే నాలుగు పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయాలంటూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందడంతో శనివారం రాత్రి పొద్దుపోయేంత వరకు అధికార యంత్రంగా ఎంపికైన గ్రామాల్లో తిరుగుతూ లబ్ధిదారులను గుర్తించడానికి కునుకుపాటు లేకుండా కుస్తీపాట్లు పడ్డారు. ఆగ మేఘాల మీద జిల్లా వ్యాప్తంగా 17 గ్రామాల్లో లబ్ధిదారులను ఎంపిక చేయాల్సిన పరిస్థితి రావడం.. ఎక్కడా నిబంధనలను విస్మరించి తమ మెడకు ఉచ్చులు బిగుస్తాయో అన్న భయం మధ్యలో లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు చేయడంతో జిల్లాలో అనేక మంది లబ్ధిదారులకు సంక్షేమ ఫలాల మంజూరు జాబితాలో చోటు దక్కలేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని రాజాపేట, మోటకొండూరు, ఆత్మకూర్(ఎం.), గుండాల, మోత్కూరు, వలిగొండం, రామన్నపేట, చౌటుప్పల్, సంస్థాన్నారాయణపురం, భూదాన్పోచంపల్లి మండలాల పరిధిలో నిర్వహించిన లబ్ధిదారుల గుర్తింపు, ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమాల్లో కొంత మంది లబ్ధిదారులు తమకు అవకాశం కల్పించలేదంటూ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఆందోళన వ్యక్తం చేసిన సంఘటనలు లేకపోలేదు.

ఆదివారం పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లా పరిధిలోని 17 మండలాల పరిధిలో గుర్తించిన గ్రామాలో రైతు బరోసా కింద 8961, రేషన్ కార్డుల కింద 910, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో 1144, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 724 మంది లబ్ధిదారులకు పథకాల మంజూరు పత్రాలను అందజేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడించాయి. ఇదే పరిస్థితి జిల్లా పరిధిలోని మిగతా గ్రామాల్లో అమలు చేస్తే అనేక మంది లబ్ధిదారుల నుంచి అధికారులు తీవ్ర నిరసనలు, అసంతృప్తులు, ఆక్రోశాలను చవిచూడాల్సిన పరిస్థితులు లేకపోలేదు.

## ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### (మొదటి పేజీ తరువాయి..)

అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ఏరియా ఆసుపత్రుల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండలాల ప్రత్యేక అధికారు లు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు అలాగే పాతబడిన అద్దె భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలను వెంటనే కొత్త భవనాలలోకి మార్చాల్సిందిగా ఆదేశించారు అనంతరం ఆమె జిల్లా అధికారుల సమ్మిలిత సమావేశంలో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి ప్రారంభించిన రైతు భరోసా పెండింగ్ దరఖాస్తులన్నింటిని నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లాలోని అందరూ రెవెన్యూ డివిజనల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు .అలాగే ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జిల్లా స్థాయితో పాటు ,మండల గ్రామస్థాయిలో ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతంగా చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు పాత అద్దె భవనాలలో నిర్వహిస్తున్నట్లయితే పడిపోయేందుకు అవకాశం ఉందని, దానివల్ల పిల్లలకు ప్రమాదం జరిగే ఆస్కారం ఉన్నందున వెంటనే కొత్త భవనాలలో కి మారాలని ఆమె సూచించారు. అలాగే జిల్లాలోని పాత భవనాలలో నిర్వహించే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు ,అంగన్వాడీ కేంద్రాల స్థానంలో నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం సుమారు( 119 ) మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ తో పాటు, అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జంతువులపై క్రూరత్వాన్ని ప్రదర్శించకుండా అవగాహన కల్పించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ అరెస్టు

**చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త**

చౌటప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామ పరిధిలో ప్రతిష్టా పరిశ్రమ సమీపంలో మోటార్ సైకిల్ను అతి వేగంగా, అజాగ్రత్తగా లారీని పడుపుతూ ఢీ కొట్టిన సంఘటనలో లారీ డ్రైవర్ కొడూరు రవీందర్ను సోమవారం రిమాండ్ చేసినట్లు ఇన్స్పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు. ఈ నెల 24న ప్రతిష్ట పరిశ్రమ సమీపంలో రామన్నపేట మండలం తుమ్మలగూడెంకు చెందిన భాను ప్రసాద్, చందు యువకులు మోటార్ సైకిల్పై వెలు ్తండగా, వెనుకనుంచి మద్యం సేవించి అతి వేగం.. అజాగ్రత్తతో వచ్చి మోటార్ సైకిల్ను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్పై వెళ్తున్న భానుప్రసాద్, చందులు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ప్రమాదానికి కారణమైన సంస్థాన్నారాయణపురం మండలం కొత్తగూడెంకు చెందిన లారీ డ్రైవర్ కోడూరు రవీందర్ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఎవ్వరైనా డ్రైవింగ్ చేసే సమయంలో మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు.

## పదవీ విరమణ పొందిన వెన్రెడ్డి రాజు, బాబా షరీఫ్లకు ఘన సత్కారం


**చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపలిటీ తొలి మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు, 20వ వార్డు తొలి కౌన్సిలర్ మహ్మద్ బాబా షరీఫ్లను బంగారిగడ్డలోని యాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ విమరణ పొందిన సందర్భంగా సోమవారం ఘనంగా సత్కరించారు. జగమాల, షాలువాలతో సత్కరించారు. బంగారిగడ్డ ప్రాంతానికి, యూత్ భవన నిర్మాణం కోసం అడిగిన వెంటనే రూ.40 లక్షలు మంజూరు చేసి నిర్మించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ గౌరవ అధ్యక్షులు ఎండి.అబ్దుల్లా, అధ్యక్షులు యూనిస్, చోటేబాయ్, షాదీకాణా చైర్మన్ కరీం, చోటేబాయ్, ఏజాస్, ఇబ్రహీం, దస్తగిరి, సమీర్, ఇమ్రాన్, ఫదీర్, కమ్రోద్దిన్, ఇస్మాయిల్, జమీర్, జానీ, లతీఫ్, శ్రీను స్వామి తదితరులున్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు 20 శాతం నిధులు కేటాయించాయి

**చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త**



రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించి ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలని, విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలును మంజూరు చేయాలని కోరుతూ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్రెడ్డికి విన్నవించారు. విద్యాశాఖా మంత్రి లేక ఫీజు రీయంబర్స్మెంట్స్ బయాకి పడిపోతున్నాయన్నారు. విద్యార్థులకు రావాల్సిన రూ.7500 కోట్ల బకాయిలు రాకపోవడంతో ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. రానున్న బడ్జెట్లో అదనంగా 20 శాతం నిధులను అధికంగా కేటాయించాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, సిబ్బంది పోస్టులను వెంటనే బర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం,అశోక్, సందీప్ తదితరులున్నారు.

## రైతు మహాధర్నను జయప్రదం చేయండి : సింగిల్విండో చైర్మన్ చింతల

**చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త**



భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మంగళవారం నల్లగొండలో నిర్వహించే రైతు మహా ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు, పార్టీ శ్రేణులు తరలి రావాలని సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్రెడ్డి కోరారు. మంగళవారం ఉదయం 9 గంటలకు కెటిఆర్, మాజీ మంత్రి జగదీష్రెడ్డిలు చౌటుప్పల్ బస్టాండ్ వద్దకు వస్తున్నారని, ప్రతి కార్యకర్త, నాయకులు, రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వాగతం పలకాలని, కెటిఆర్ వెంట మహాధర్నాకు తరలి వెళ్లాలని ఆయన కోరారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల అరెస్ట్ చేసిన పోలీసులు

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 27

తిప్పర్తి పోలీస్ స్టేషన్ నుండి మీడియా కు వివరాలు వెల్లడించిన నల్గొండ డి.ఎస్.పి శివరామిరెడ్డినలుగురు నిందితులు అరెస్ట్, మరో ఇద్దరు పరారీ. వీరి వద్ద నుండి రెండు ఎర్తిగా కార్లు, 8,50,000/ విలువ గల రెండు లారీలు స్వాధీనం. నిందితులు వివరాలు . 1. మెండే వెంకన్న (35 సం) లారి డ్రైవర్, అయిటిపాముల గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా 2.గుజ్జేంటి శ్రీనివాస్ (47 సం), లారి డ్రైవర్, అయిటిపాముల గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా 3.కొరుపుల సాయి కుమార్ (28 సం), లారీ డ్రైవర్, అయిటిపాముల గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా 4.కొండా సురేష్ (35 సం), లారీ డ్రైవర్, (పరారీ), ఇనుపముల గ్రామం కేతేపల్లి మండలం, నల్గొండ జిల్లా (పరారీ) 5.అరికే రవి (48 సం), కొత్తగూడెం జిల్లా 6 షేక్ హబీబ్ రహమాన్ (27 సం), ఆటో నగర్, విజయవాడ (పరారీ) నల్గొండ పట్టణం రామ్ నగర్ కు చెందిన పాలడుగు రాజు తన లారీని తిప్పర్తి పోలీస్ స్టేషన్ పక్కన గల మార్కెట్ యార్డ్ నందు పార్కింగ్ చేయగా తేదీ 24.12.204 న లారీ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకు వెళ్ళినారని చేసిన ఫిర్యాదు మేరకు తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో ద్విన్లు 232/24 ధ్రు 303(2) తీవిశీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు లో భాగంగా సీఐ



శాలిగౌరారం, ఎస్ఐ తిప్పర్తి వారి పోలీస్ సిబ్బంది నిన్న సాయంత్రం తిప్పర్తి సెంటర్ లో నకిరేకల్ రోడ్డు వైపు వాహనా తనిఖీలు చేస్తుండగా రెండు ఎర్తిగా కార్లు నెంబర్ ప్లేట్ లేకుండా అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో కారులో ఉన్న నలుగురు వ్యక్తులను ఆపి విచారించగా ఇట్టి నలుగురు వ్యక్తులు పోలీస్ లకు పట్టుబడి కాకుండా నంబర్ ప్లేట్ లేని కారులో రాత్రిపూట తిరుగుతూ రహదారుల వెంబడి మీద చీకటి ప్రదేశాల్లో పార్క్ చేసిన లారీలను దొంగతనం చేసి విజయవాడలోనీ ఆటో నగర్ ఏరియాలో ఇట్టి దొంగలించిన లారీలను అమ్మి సులువుగా డబ్బులు సంపాదిస్తామని నేరాన్ని ఒప్పుకున్నారు. ఒప్పుకోలు వివరాలు: 1.ఇట్టి నేరస్తులు డిసెంబర్ 23 ,2024 న తిప్పర్తి మండలం లోని మార్కెట్ యార్డ్ లో పార్క్ చేసిన తి29గతి 3445 రాత్రి దొంగలించి విజయవాడ ఆటో నగర్ లో షేక్ హబీబ్ కు అమ్మినారు. (ద్విన్లు 232/24 ధ్రు 303(2) తీవిశీ ౖ శిశీ ద్రుత్తుక్ష) 2. ఇట్టి నేరస్తులు జనవరి 5,2025 న చిట్యాల మండలం పెద్దకాపర్తి పెట్రోల్ బంక్ లో పార్క్ చేసిన తి29గతి8819 తెల్లవారు జామున దొంగలించి విజయవాడ ఆటో నగర్ లో షేక్ హబీబ్ కు అమ్మినారు (ద్విన్లు 04/25 గీధ్రు 303(2) తీవిశీ ౖ శిశీ ద్రుత్తు) 3. నేరస్తుడు మెండే వెంకన్న మరొక నేరస్తుడు గుంజేటి శ్రీను పేరు మీద ఫైనాన్స్ లో లారీ తీసుకుని నిజీ లు కట్టకుండా ఫైనాన్స్ వారిని మోసం చేసి ఇట్టి ఫైనాన్స్ లారీ ని విజయవాడ ఆటో నగర్ లో షేక్ హబీబ్ కు అమ్మినారు. ఇట్టి నెరస్తుల వద్ద నుండి రెండు కేసులలో రెండు ఎర్తిగా కార్లు, 8,50,000/ విలువ గల రెండు లారీలు స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనది.వీరిలో తి4 కొండా సురేష్,తి6 షేక్ హబీబ్ లు పరారీలో ఉన్నారు. ఇట్టి లారీ దొంగతనం కేసును చేదించిన సిఐ శాలిగౌరారం కే. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ తిప్పర్తి బి.సాయి ప్రశాంత్ ని, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, రాము మరియు తిప్పర్తి పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ప వార్ అభినందించారు

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

...ఆదాస్ విక్రమ్ మాదిగ..

మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో పయనించాలి

.. ఊరూవాడా దండోరా ..

అలుపెరగని ఎమ్మార్పీఎస్ ప్రస్థానం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త , జనవరి 27

ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాదు నడి బొడ్డున లక్ష డప్పులూ వేల గొంతుకల నినాదంతో ఏ.బి.సి.డి వర్గీకరణ సాధనకై మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన మందా కృష్ణ మాదిగ కి స్వాగతం పలికేందుకు జనాల్ని సమీకరణ చేసేందుకు ఇవాళ లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాగార్జునసాగర్ నంది కొండ మున్సిపాలిటీ లో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఎస్సీ వర్గీకరణ విషయంలో జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాది గ వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని 7 న ఏర్పాటు చేయడం



జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సి న బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయ కులు ఆదాస్ విక్రమ్ మాది గ అన్నారు .ఈ కార్య క్రమానికి మందకృష్ణ మాదిగ అతిథిగా పాల్గొంటా రని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాల్సి న బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఒక వర్గం నుండి మరో వర్గానికి జరుగుతున్న పోరులో తమ సత్తాను చాటి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయుటకు గ్రామ గ్రామాలలో మాదిగలను చైతన్య వంతం చేయాలని సూచించారు. లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమానికి ప్రతి ఒక కార్యకర్త తమ భుజానికి ఒక డప్పు వేసుకొని సమావేశానికి హాజరై విజయవంతం చేయా లన్నారు. ఫిబ్రవరి 7న ఏర్పాటుచేసి హైదరాబాద్ తరలించే విధంగా చూడాలని అన్నారు. ఇంటికొక్క డప్పు తీసుకొని యువకులను కదిలించే బాధ్యతలో సైతం నాయకులు చొర వ తీసుకోవాలని సూచించారు. మాదిగ మాదిగ ఉపకాలాలను సైతం కదిలించే విధంగా ముఖ్య నాయకులు ప్రత్యేక, కార్యాచరణ. రూపొందించుకోవాల్సి న అవసరం ఉందని బాధ్యతలు తీసుకొని ఉప కులాలను సైతం బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కష్టపడ్డాడు మనమందరం కష్టపడి ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో చిత్రం, శ్యాము మాదిగ, పెరిక శ్రీను మాదిగ, మంద కిషోర్, గణేష్, వెంకటేష్, రమణ, గోపాల దావీదు,కృష్ణ కుమార్, పెంచలయ్య, వెంకటేశ్వర్లు, నాగేందర్, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన అధికారులు

మునగాల జనవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఎంపీ ఓ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థు లకు మధ్యాహ్న భోజన



అందించడంలో ఏజెన్సీ వారు రుచికరమైన నాణ్యమైన భోజనా నందించాలన్నారు. విద్యార్థులకు భోజన విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడబడిన సహించేది లేదన్నారు. భోజనం విషయంలో ఉపాధ్యాయులు దృష్టిసరించి చూసుకోవాల్సి న బాధ్యత ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు వండి పెట్టిన భోజనాన్ని స్వయంగా తిని చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ పటిష్టతకు కృషి

నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త మండలంలో యూత్ కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానని అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తామని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ అన్నారు. మండలంలోని కరివిరాల గ్రామంలో సోమవారము యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు ఎస్కే నజీర్, ఉపాధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శి శంకర్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం నీలిమ గాంధీ , నాయకులు రమాదేవి, శ్రీను, రామయ్య, కృష్ణారెడ్డి, విశ్వనాథరెడ్డి, చంద్రశేఖర్, వెంకన్న, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

కోదాడ, జనవరి 27, ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రాంతం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ను కోదాడ రూరల్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్లోని ఇందుపల్లి నుండి మండల పరిధిలోని కూచిపూడి మీదుగా కోదాడకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ వాహనాన్ని ఎర్రవరం గ్రామ శివారులో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు టిప్పర్ యజమాని డ్రైవర్ అయినా షేక్ జానీ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఉత్తమ లైన్ మెన్ గా రతన్ సింగ్

కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పులిచెర్ల లైన్ మెన్ రతన్ సింగ్

పెద్దవూర జనవరి 27 ప్రభాతవార్త 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా విశిష్ట సేవలు అందించినందుకు మండలంలోని పులిచెర్ల గ్రామంలో పని చేస్తున్న లైన్ మెన్ రతన్ సింగ్ కు ఉత్తమ అవార్డు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతిలో మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల నాకు సంతోషంగా ఉందన్నారు. దీంతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. అవార్డు రావడానికి కృషి చేసిన విద్యుత్ ఉన్నతాధికారులకు, తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ కార్యవర్గాలు ఎన్నిక

నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడిగూడెం మండలంలోని ఈకే పేట గ్రామంలో నడిగూడెం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మిట్ట గనుపుల మోసే ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ ఆధ్వర్యం లో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా కిన్నెర సుధాకర్ ఉపాధ్యక్షుడిగా కళ్యాణ్ ప్రధాన కార్యదర్శిగా మధు నీ నియ మించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొలుగురి సైదులు మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపు నిచ్చారు. అదేవిధంగా రామాపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా మందుల శ్రీను, ఉపాధ్యక్షుడునేలమర్రి శ్యాము, ప్రధాన కార్యదర్శి రాకేష్ ను నియమించారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చింతపల్లి,జనవరి27,ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు నిచ్చెనపైనుండి జారిపడి ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల పరిధిలోని కురుమేడు గ్రామశివారులోగల ఇటుక బట్టీలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన తురుపాన్ చింద(35) కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఈ నెల 25న ఇటుక బట్టీలో వరి పొట్టు పోసేందుకు నిచ్చెన ఎక్కగా ప్రమాదవశాత్తు జారిపడటంతో తలకు బలమైన గాయమైంది.బట్టీలోనే పని చేస్తున్న బంధువులు మాల్ వెంకటేశ్వర్ నగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 26న మృతి చెందినట్లు తెలిపారు.మృతుని అన్న జట్టు చిందా ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసునటతన్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నేడు ఆకుపాములలో విద్యుత్ అంతరాయం

మునగాల జనవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకు పాముల సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతుల కోసం మంగళవారం విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు ఏ ఈ వికాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలన్నారు. ఆకుపాముల సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాల వినియోగదారులకు పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు .

# పార్టీ కార్యకర్తలకు చీమంత హాని తలపెట్టినా చిరుతై నేనొస్తా



కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి
మార్పు అంటూ ఆనాటి చీకటి రోజులను తెచ్చిన కాంగ్రెస్
బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం
స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి
ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం
అప్పె అప్పె నో రిప్పె అన్నట్లు అయిపోయింది కాంగ్రెస్ పాలన
అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశంలో మాజీ ఎమ్మెల్యే
బొల్లం మల్లయ్య యాదవ్

**అనంతగిరి జనవరి 27 ప్రభాత వార్త:** కార్య కర్తలకు చీమంత హామీ తలపెట్టిన చిరుతై నేను వస్తానని అధికార పార్టీ నాయకుల ఉడత బెదిరింపు లకు ఎవరు భయపడద్దని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై మాట్లాడారు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు. సంవత్సరం కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు. బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్డు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికాలంలో ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను విఫలమైందని ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతకు భయపడి స్థానిక ఎన్నికలు పెట్టడంలో కాలయాపున చేస్తుందని ఆయన ఆరో పించారు. రాష్ట్రంలో ఆరుగురు ముఖ్య మంత్రులతో ఆగం పట్టిస్తున్నారని అన్నారు.ఉత్తమ్ దంపతులు ఉత్తి మాటలతో నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజల వారికి బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. జనవరి 26న రాష్ట్ర మొత్తం సంక్షేమ పథకాలను అందజేస్తామని చెప్పిన ప్రభుత్వం మండలాల్లో ఒక చిన్న గ్రామాన్ని ఎంచుకొని పనికిరాని హామీ పత్రాలను అందజేసి ప్రజలని పిచ్చోళ్ళని చేస్తున్నారని ఆయన ఆగ్రహించారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసే సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.. కేసీఆర్ బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు,కేసీఆర్ కిట్లు,న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు,గొర్రెలు ఇచ్చిండు, కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు.నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నారు. మహిళలకు 2500 అన్నారు.ప్రతి మహిళకు 25వేల బాకీ పడ్డారని ఆయన తెలిపారు. బతుకమ్మ చీరెలు అన్నడు,500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా, విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అన్నడు అని గుర్తు చేశారు.దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.రుణమాఫీ డిసెంబర్ 9, 2024 వరకు చేస్తానని ఇప్పుడు అంటున్నారు, అది కూడా 3లక్షల మందికే అట ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని ఆయన గుర్తు చేశారు.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అనేది పెద్ద మోసం నిరుద్యోగ యువత పై అరాచకం చేస్తున్నారు.ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడున్నారు. అధికారం వచ్చాక పత్తా లేకుండా పోయారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గులోత్ శ్రీనివాస్ నాయక్,మాజీ సొసైటీ చైర్మన్ ఉషారాణి హనుమంతరావు,పార్టీ నాయకులు మట్టపల్లి పుల్లయ్య గౌడ్, పూర్ణచందర్, అఫ్జల్, బిక్షం,మట్టపల్లి సైదులు, అన్ని గ్రామల శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు,సింగల్ విండో డైరెక్టర్లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ దంపతుల చిత్రపటాలకు పాలాభిషేకం

*నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త*

రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు కాగిత రామచంద్రపురంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామాన్ని సంక్షేమ పథకాలు అమలుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి నందుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మంత్రి ఎమ్మెల్యే కు గ్రామస్తు లు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షే మానికై ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గోనుల రాజేష్,గ్రామ శాఖ అధ్యక్షులు అలుగుబెల్లి గురువారెడ్డి, నాయకులు నాగిరెడ్డి లింగారెడ్డి, అలుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు గ్రహీత కు సన్మానం

**నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త** స్థానిక పశువైద్యాధికారి అఖిల ఉత్తమ డాక్టర్ గా అవార్డు స్వీకరించిన సందర్భంగా సోమవారం భారత రాష్ట్ర సమితి నడిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, నాయకులు ఆమెను సన్మానించి మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్. మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న రవి. మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు మేకల గంగరాజు. మండల మైనార్టీ నాయకులు జలీల్. బుడే సాహెబ్.ఉద్యమ నాయకులు దున్న ప్రవీణ్. డాక్టర్ సైదులు.దున్న అభి. దున్న శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.



## వ్యాసరచన పోటీల విజేతలకు అభినందనలు



**కోదాడ టౌన్ జనవరి 27 ప్రభాతవార్త** స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థుల కు సోమవారం ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గడుగ్గాయి మాస పత్రిక, కెనడా ఆన్లైన్ పత్రికల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన వివక్షతో కూడిన మొబైల్ వాడకం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి తాళ్లూరి రేఖ ప్రథమ బహుమతి పొందగా పాఠశాలకు చెందిన ఎండి అఫీషా, ఎస్కే ఫాతిమా గుంజల వెన్నెల ఏ అమూల్యలు ప్రజల గణపత్యాలున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యా క్రీడలతో పాటు సమకాలిక సమస్యలపై కూడా అవగాహన కలిగి ఉండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయులు ఉపాధ్యాయులు బడుగుల సైదులు తదితరులుపాల్గొన్నారు

## కోదాడ వార్త



## ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గ్రాండ్ టెస్ట్

*కోదాడ, జనవరి 27, ప్రభాతవార్త:*



కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలలోని పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 30 తారీఖున పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన గౌడ్ పేర్కొన్నారు. గ్రాండ్ టెస్ట్ కు సంబంధించి సోమవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మీడియా సభ్యులతో కలిసి బ్రోచర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందించారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ గ్రాండ్ టెస్ట్ ద్రోహదపడుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోదాడ ,అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతె, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ విషయం తెలియజేసి విద్యార్థులను గ్రాండ్ టెస్ట్ కు హాజరయ్యేలా చూడాలని కోరారు.ఈ గ్రాండ్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి 5016, రెండవ బహుమతి 3,016,మూడవ బహుమతి 2016 అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, హరికిషన్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, పూర్ణచంద్రరావు, లక్ష్మణ్, వెంకటనారాయణ, గోపాలకృష్ణ, నరేష్, సత్య రాజు, పవన్, నజీర్, రహీం, వీరబాబు, సైదులు రమేష్, మనీ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణానగర్ లో బిఆర్ఎస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక



**మునగాల జనవరి 27 ప్రభాతవార్త** మండల పరిధిలోని కృష్ణానగర్ లో బిఆర్ఎస్ గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ నూతన అధ్యక్షులుగా బేతం రాజమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండు వీరయ్య, ఉపాధ్యక్షులు వీరంశెట్టి నరసయ్య, జె మోహన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండ్లపల్లి వెంకట్ రెడ్డి, కోశాధికారిగా నూకబత్తిని ధనుంజయ్ రావు, కార్యవర్గ సభ్యులు గా మిట్టగనుపుల లింగయ్య, జూకంటి అచ్చయ్య, వీరం రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మందవ లింగయ్య, గుండ్లపల్లి లక్ష్మారెడ్డి, గౌరవ సలహాదారులు గుండ్లపల్లి ఉపేందర్ రెడ్డి, ఎరుకల శ్రీశైలం గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీని ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగర్ రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయటంలో భాగంగా గ్రామ గ్రామాన గ్రామ కమిటీలు వేస్తున్నట్లు చెప్పారు. గ్రామ శాఖలు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీని గ్రామంలో బలోపేతం చేయుటకు కృషి చేయాలన్నారు.అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం చేయాలని పార్టీ నూతన కమిటీకి సూచించారు.

## నిబంధనలు పాటిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ గంగాధర్

*భువనగిరి రూరల్ జనవరి 27 ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ యొక్క కాలపరిమితి ముగిసినందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె గంగాధర్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులు సమయపాలన పాటించి, నిబంధనలు పాటిస్తూ



ప్రజా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మెనూ చార్జీలు పెంచాలని కలెక్టరేట్ ముందు ధర్నా

### వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



*భువనగిరి రూరల్ జనవరి 27 ప్రభాతవార్త*

:మార్కెట్ ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూ చార్జీలు పెంచి, కోడిగుడ్లు, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మెనూ చార్జీలు పెంచి మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ,.. గత 22 సంవత్సరాలుగా వంట కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని, కోడుగుడ్డు ధర మార్కెట్లో రూ. 8/ ఉండగా ప్రభుత్వం రూ.5/ మాత్రమే చెల్లించడంతో కార్మికులుపై రూ.3/ అదనపు భారం పడుతుందని కావున ప్రభుత్వమే కోడి గుడ్లను వంట గ్యాస్ ను సరఫరా చేయాలని, మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు ప్రతి విద్యార్థికి రూ. 25/ కు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మధ్యాహ్న భోజనం కార్మికులకు నెలకు రూ. 10 వేలు ఇచ్చి తమ హామీని నిలబెట్టుకోవాలని, ప్రమాద బీమా సౌకర్య కల్పించాలని,పెండింగ్ లో ఉన్న బిల్లులు, వేతనాలను చెల్లించాలని, వంట కార్మికులను తొలగించకుండా జీ.వో ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు బుచ్చమ్మ, కృష్ణ, మణెమ్మ, నిర్మల, ఉమా, సంధ్య, మంగ, లత, శ్యామ్, పారిజాత, పద్మ, లక్ష్మి, పుష్ప, సుధాకర్, రాజు, మమత, గంగమ్మ, వెంకటేష్,వంట కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*ఆత్మకూరు(ఎం) జనవరి 27 ప్రభాతవార్త:*



రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు పడుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత.ూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని,ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్స కు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, బత్తిని ఉప్పలయ్య గౌడ్,ఎద్దు వెంకన్న,బీసీ సెల్ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్ గౌడ్,బూడిద రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఎంపీడీవో కి వినతి పత్రం అందజేత

*ఆత్మకూరు(ఎం) జనవరి 27 ప్రభాతవార్త:*

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలకు అధికారుల నిర్లక్ష్యం వల్ల నిజమైన లబ్ధిదారునికి ఇండ్లు మంజూరు కాలేదని రిసర్వే చేయించి లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాములు నాయక్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాల అమలు కోసం మండలంలో అన్ని గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు చూడాలని డిమాండ్



చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాస్పోక్ పర్సన్ బొబ్బలి ఇంద్రారెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బీజేవై మండల పార్టీ అధ్యక్షులు పైళ్ళ ప్రశాంత్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ లోడి మహేష్,భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,శ్యామల నరేష్, పరకాల రాంబాబు, సూర్య,కోసం నరేష్,బొంత పరశురాములు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న డాక్టర్ గుమిడెల్లి మహేందర్

*ఆత్మకూర్(ఎం) జనవరి 27 ప్రభాతవార్త:*

మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ డాక్టర్ గుమిడెల్లి మహేందర్ ప్రస్తుతం నకిరేకల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. యాదాద్రి సూర్యాపేట నల్లగొండ జిల్లాల జోనల్ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు హైదరాబాద్ లో సెక్రటరీ డాక్టర్,అలగు వర్షిణి ఐఏఎస్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ గుమిడెల్లి మహేందర్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నన్ను ప్రోత్సహిస్తున్న వారికి అవార్డు అందజేసిన వారికి ధన్యవాదలు తెలిపారు.



## మహిళా సంఘం నెలసరి వ్లాయిదా సొమ్ము కాజేసిన వి బి కే

*వలిగొండ జనవరి 27 ప్రభాతవార్త :*



మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన నాగలక్ష్మి మహిళా సంఘం సభ్యులు14 9 2021న బ్యాంకు నుండి పదిలక్షల లోను తీసు కొని నెల నెల వాయిదా ప్రకారం ప్రతి నెల వీబికే చలిచీమల రాణికి ఇవ్వడం జరిగింది. లోను పూర్తిగా కట్టి తిరిగి లోను కోసం బ్యాంకుకు వెళ్లగా 4 లక్షల 36 వేల రూపాయలు బ్యాలెన్స్ కట్టలేదని సూచించగా మహిళా సంఘం సభ్యులు వి బి కే రాణిని నిలదీయగా పొరపాటున శ్రీనిధి ఖాతాలు పడినవి. 15 రోజులలో క్లియర్ చేస్తానని, లేనియెడల పూర్తిగా నేను అప్పు చెల్లిస్తానని హామీ పత్రం రాసి ఇవ్వగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంఘ సభ్యులు వినతిపత్రం అందించి మాకు న్యాయం చేయాలని కోరారు.

## పాడి రైతులు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*వలిగొండ డిసెంబర్ 27 ప్రభాతవార్త :*



పాడి రైతులు పశుసంవర్ధన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ పశువులను సంరక్షించుకోవాలని ఈవో డాక్టర్ రాజశేఖర్ సూచించారు. సోమవారం మండలంలోని సంగం గ్రామంలో పశు సంవర్ధన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గర్భకోశ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు వ్యాధి బారిన పడకుండా సకాలంలో టీకాలు వేయించాలని, గాలికుంటు నివారణ మందులు సకాలంలో వేయించాలని, రైతుల తమ పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించినట్లయితే మేలు జాతి పాడి పశువులు జన్మిస్తాయని సూచించారు. విటమిన్ ఇంజక్షన్లు,పాల దిగుబడి పెంచే కనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పసి వైద్యాధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి,గోపాలమిత్ర సూపర్వైజర్ మహేష్, జె వి.వో లు రేఖ, మల్లేశం ఉపేందర్, వెంకటరమణ, గోపాల మిత్రులు శ్రీశైలం మల్లేశం స్వామి పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల కోసం సహకారం అందిస్తాం

*రామన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు సహకారం అందిస్తామని సామాజికవేత్త సోమేశ్వరరావు స్పష్టం చేశారు. మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమేశ్వరరావు తన సొంత ఖర్చులతో బహుమతులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి వారికి సహకరించాలని కోరారు. అనంతరం దాత సోమేశ్వరరావు అధ్యాపక సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్ బాబు, రమేష్, భద్రయ్య,, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా భూక్యా రమాదేవి

*అనంతగిరి జనవరి 27 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చనుపల్లి గ్రామ గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్యా రమాదేవి ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా 76 గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజావత్ నందా లాల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని ఆమె అందుకున్నారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ,మంచినీటి సరఫరా, స్ట్రీట్ లైట్స్ తదితర అంశాల నిర్వహణతో గ్రామాన్ని ముందుంచారు..ఈ సందర్భంగా కార్యదర్శి రమాదేవిని గ్రామస్తులతో పాటు వివిధ పార్టీల నాయకులు,అధికారులు అభినందించారు. గిరిజన బిడ్డగా వ్యవసాయ కూలి కుటుంబానికి చెందిన రమాదేవి నిరుపేదగా చిన్నతనం నుంచి కుటుంబానికి అండగా ఉంటూ చదువుకుంది.తాను చదివిన చదువు కష్టానికి ఫలితంగా పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం పొంది.మండలంలోని చనుపల్లి గ్రామపంచాయతీకి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న రమాదేవి తను చేసే పనిని నియమ నిబంధనలతో చేస్తూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తూ వస్తు ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకోవడం ఎంతో మంది గిరిజన బిడ్డలకు ఆదర్శంగా నిలిచింది.

## కేంద్ర బడ్జెట్లో వేతన జీవులకు ఊరట కల్పించాలి

*కోదాడ టౌన్ జనవరి 27 ప్రభాతవార్త .*

కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్లో వేతన జీవులకు వేతన జీవులకు ఊరట కలిగించే విధంగా సవాలు చేయాలని టి పి టి ఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు బదుగుల లింగయ్య సైదులు కోరారు. దేశంలో టాప్ టాక్స్ చెల్లింపుధారుల గా ఉన్న మధ్య తరగతి వేతన జీవులకు అనువు గా వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఆదాయ పన్ను పరిమితి నీ ప్రస్తుతం వున్న పరిమితి రూ 3 లక్షల నుండి రూ.5 లక్షల కు పెంచాలని కోరారు. ద్రవ్యోల్బణం రేటు పెరుగుతున్న నేపథ్యంలో రూ.10 లక్ష ల ఆదాయం మేరకు జీరో టాక్స్ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని మధ్యతరగతి వేతన జీవుల కోరుకుంటున్నారన్నారు. స్టాండర్డ్ డిడక్షన్ రూ.75 వేల నుండి లక్ష కు పెంచాలని 80 క్రింద రూ1.5 నుండి 2లక్షల వరకు మినహాయింపు ఇయ్యా లన్నారు. మధ్యతరగతి ప్రజల సంక్షేమ కొరకు లొ మార్పులు చేయాలని, గృహ వసతి, నిత్యవసర సరుకులు లను అందుబాటు లోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ను కోరారు.

## జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



**కోదాడ, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ టియు డబ్ల్యూజే,ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి కోరారు. సోమవారం పట్టణంలో టియుడబ్ల్యూజె యూనియన్ డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన జర్నలిస్టుల అందరికీ ఇండ్లు స్థలాలు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. ప్రభుత్వం హెల్త్ కార్డులు సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. కార్పొరేట్ వైద్యశాలలో హెల్త్ కార్డులకు సరైన వైద్య సదుపాయం కల్పించడంలో అధికారులు విఫలమైనారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు రాయపూడి చిన్ని, టి యు డబ్ల్యూ జే యూనియన్ దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షులు బాదే రాము, జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల మల్లికార్జున రావు, కోట రాంబాబు, సతీష్ కుమార్, అలుగుబెల్లి హరినాథ్, పాల్గొన్నారు.

## రాష్ట్ర పండుగగా గుర్తించాలి

*నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతరలలో సమ్మక్క,సారలమ్మ జాతరల తర్వాత స్థానం రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్పల్లి లింగమంతుల (పెద్దగట్టు జాతర) జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ కోరారు. ఈ జాతర రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమితో మొదలై మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ జాతరకు వివిధ రాష్ట్రాల నుండి దాదాపు కోటి మంది భక్తులు వస్తారు. ఈ జాతరను భారతదేశంలోని యాదవుల కుంభమేళాగా పిలుస్తారు. ఈ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని 1997 నుండి కోరుతున్నాము. సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యం వహించారు నూతన తెలంగాణ రాష్ట్రంలో కూడా టిఆర్ఎస్ నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర పండుగ గుర్తించాలని యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపకులు బడుగుల నాగార్జున యాదవ్ గారు ఈ ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందాలని వినతి


*మునగాల, జనవరి 27 ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని యువకులు అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్నట్లు చెబుతున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా పథకాలు అధికార పార్టీ నాయకులకు భూములు ఉన్నవారికి మరల కేటాయిస్తున్నారని తక్షణమే అలాంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, మండలంలో పైలట్ ప్రాజెక్టుగా తాడువాయి గ్రామాన్ని ఎంపిక చేసి గత ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా పలువురికి ప్రభుత్వ పథకాల ఎంపికకు సంబంధించిన పత్రాలు సైతం పంపిణీ చేయడంపై తక్షణమే వివరణ నిర్వహించాలని మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన యువకులు సోమవారం మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం లో నయాబ్ తహసిల్దార్ సత్యనారాయణ కు, ఎంపీడీవో కార్యాలయం లో ఎంపిఒ దార శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు లక్ష్మీనారాయణ, వీరన్న,కే సుందరయ్య, జె వెంకటేశ్వర్లు, కె వీరస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

## తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

*కట్టంగూర్, జనవరి 21, ప్రభాతవార్త*



స్థానిక జడ్పీహెచ్ఎస్ కట్టంగూరు ఆవరణలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)క్యాలెండరును కట్టంగూర్ మండల విద్యాధికారి అంబటి అంజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ఈదులూరు ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, జడ్పీ హైస్కూల్ కురుమర్తి ప్రధానోపాధ్యాయురాలు కవిత, తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అలుగుపల్లి పాపిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, కట్టంగూర్ మండల శాఖ అధ్యక్షులు పాందరి, ప్రధాన కార్యదర్శి యాదగిరి, మునుగోడు మండల శాఖ అధ్యక్షులు మిర్యాల మురళి, నార్కట్ పల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల శ్రీనివాస్, వీరస్వామి గారు,యాదగిరి, జిల్లా పరిషత్, కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## జర్నలిస్ట్ కుక్కడపు ముత్యాలు గౌడ్కు పురస్కారం


*మర్రిగూడ,జనవరి27,ప్రభాతవార్త:*



ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ 92వ జయంతిని పురస్కరించుకొని నారాయణగూడ డిగ్రీ కళాశాల హాల్లో హైద్రాబాద్ అమరవీరుల ఆశయసాధన రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో మర్రిగూడ మండల వార్త రిపోర్టర్,సీనియర్ జర్నలిస్ట్ కుక్కడపు ముత్యాలుగౌడ్కు ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ జయంతి పురస్కారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం,సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, అరుణోదయ కళాబృందం విమలక్క,సినిమా డైరెక్టర్ ఎండి రఫీ, అమరవీరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరె సాయిరాం, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొలుకులపల్లి యాదయ్య,ఫ్లోర్ ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ ,సీనియర్ జర్నలిస్ట్ మహేశ్వరం సతీష్,సామాజిక కార్యకర్త పగడాల లింగయ్య,వెన్నమనేని నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు చలో నల్లగొండ.... ...కర్షక సోదరులకు పిలుపు

*మర్రిగూడ,జనవరి27,ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకు నేడు చలో నల్లగొండకు తరలి రావాలని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,రైతులు బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరకు లింగంగౌడ్ కోరారు. రైతు భరోసా,రైతు రుణ మాఫీ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వంపై నేడు జరగబోయే మహాధర్నాకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక కార్యక్రమాలపై తిరుగుబావుటా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ కదం తొక్కాలని మర్రిగూడ మండల రైతున్నలను,కార్యకర్తలను కోరారు.

## రైతు ధర్నాను విజయవంతం చేయాలి

### మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్



**కట్టంగూర్, జనవరి 27, ప్రభాతవార్త** ఈనెల 28వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మహా రైతు ధర్నాను దిగ్విజయం చేయాలని కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం అయిన కట్టంగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. సోమవారం జరిగే మహా రైతు ధర్నాకు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, అదేవిధంగా జిల్లా మాజీమంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు హాజరు కానున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు అన్ని విధాలుగా మేలు జరిగిందన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగే రైతు మహా ధర్నాకు కట్టంగూర్ మండలంలోని ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తరాల బలరామ్ పిలుపునిచ్చారు.

# నేత్రదానంతో అంధుల జీవితంలో వెలుగులు

*నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త*

కంటి చూపులేక ఎంతో మంది జీవితంలో ఎటువంటి వెలుగులు లేక అంధకారంలో జీవితం గడుపుతున్నారని, అటువంటి వారికి నేత్రదానం చేయడం వల్ల వారి జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు నల్లగొండ లయన్స్ క్లబ్ , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు.గ్రామాలలోని ప్రజలకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారిని నేత్రదానం చేయడానికి ప్రోత్సహించాలని కోరుతూ నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని నాగశ్రీ ఆస్పత్రిలో ఆర్ఎంపి పాల్వాయి ప్రసాద్‌ను కోరుతూ నేత్రదానానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించ వలెనని ఒకవేళ పార్థివ దేహం ఫ్రీజర్ బాక్స్ లో ఉంటే 12 నుంచి 15 గంటలలోగా నేత్ర దానం చేయించవచ్చునని, మరణానంతరం నేత్రదానం చేసినవారికి మోక్ష సిద్ధి లభిస్తుందని "వాల్మీకి రామాయణం, అయోధ్య కాండ 12వ సర్గ, శ్లోకం నెంబర్ 43" లో వ్రాయబడి ఉందని లయన్ చంద్రశేఖర్ చిరునోముల తెలిపారు. నేత్రదానం పై మరింత సమాచారం కొరకు తమ నెంబర్ 9948143299 నందు సంప్రదించాలనని కోరారు.నేత్రదాతలను "భక్త కన్నప్ప" గా కీర్తించబడతారని ,తమ ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి ఇప్పటివరకు 50 మంది పార్థివ దేహాల నుండి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో, 100 కార్నియాలను సేకరించామని వీటి ద్వారా 100 మంది కార్నియా అంధులకు కంటిచూపును



ప్రసాదించడం జరిగినదని మేనేజింగ్ డైరెక్టర్ డా॥ హరినాథ్ తెలిపారు.మేనేజర్, డాక్టర్ ఏసిహెచ్ పుల్లారావు మాట్లాడుతూ సేకరించిన నేత్రాలను (కార్నియా అను కంటి పొరలను) హైదరాబాదులోని ఐ బ్యాంక్ లకు పంపించి, 72 గంటలలోగా కెరిటోప్లాస్టి ఆపరేషన్ చేయించి కార్నియల్ అంధులకు కంటిచూపు తెప్పించడం జరుగుతుందని తెలిపారు.నేత్రదానం అంటే కేవలం కనుగుడ్డు పై పొరను మాత్రమే సేకరిస్తారని, కంటి గుడ్లను తీయరని సభ్యులు స్పష్టం చేశారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామెర యాదయ్య, డా॥ ప్రవీణ్ ,డా॥ రమేష్, ఇతర సభ్యులు, లైన్స్ క్లబ్ డైమండ్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నీలా గోవర్ధన్ ,మనం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దైద నాగరాజు, ఆపద్బాంధవ సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు. నేత్రదాతల కుటుంబ సభ్యులను అభినందించారు.

# ముగిసిన చౌడంపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్



*నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త*

ఈనెల 10వ తేదీన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గారి జన్మదిన వేడుక సందర్భంగా ప్రారంభమైన చౌడంపల్లి ప్రీమియర్ లీగ్ లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించగా ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫైనల్ మ్యాచ్ని ఏర్పాటు చేయగా మొదటి బహుమతి దాతగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊశయ్య ఇరుజట్ల ఆటగాళ్లని పరిచయం చేసుకొని ఆటని ప్రారంభించారు, మొత్తం 32 గ్రామాల టీంలు పాల్గొనగా మొదటి బహుమతి స్వామి లెవెన్ తాళ్ల వెల్లంల పరిసర గ్రామాల యువకులు, రెండవ బహుమతి చౌడంపల్లి గ్రామం దామర ఉదయ్ కుమార్ ఆర్గనైజర్ టీం, మూడవ బహుమతి పిడి లెవెన్ తొండలవాయి గ్రామం టీం గెలుచుకున్నారు.బహుమతులని అందజేయడానికి ముఖ్య అతిథులుగా నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ , బహుమతుల దాతలు దూదిమెట్ల సత్తయ్య, బెల్లి సైదులు, బోడ శంకర్, తిరుగుడు రవి, ఆర్గనైజర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ దామెర ఉదయ్ కుమార్ చేతుల మీదుగా గెలిచిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ టోర్నీ ను ఉద్దేశించి ఎస్ఐ క్రాంతి గారు మాట్లాడుతూ గ్రామీణ యువత ఆటలపై మక్కువ పెంచుకోవాలని ఈ టోర్నమెంట్ నిర్వహించడంపై ఆర్గనైజర్ ఉదయ్ కుమార్‌ను గ్రామ యువకులని అభినందించి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో క్రీడాకారులను ఎలాంటి వ్యసనాలకు అలవాటు కాకుండా క్రీడల వైపు చూసే విధంగా చేయడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు . ఇలాంటి క్రీడల టోర్నమెంట్ లకు సమాజానికి మంచి చేస్తాయని మరిన్ని క్రీడా పోటీలకు కూడా తప్పకుండా సహకరిస్తామని దాతలు తమ సుముఖతను తెలియ చేశారు ఈ కార్యక్రమంలో గత 15 రోజుల నుండి ఆడిన జట్లలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్స్,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్స్ గెల్చుకున్న క్రీడాకారులు పలు జట్ల క్రీడకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బాధితుడికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక చేయూత

**చిట్యాల రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కట్టెల లింగస్వామి ఎడమ కాలుకు ఇటీవల సెప్టిక్ కావడంతో వైద్యులు తొలగించారు. సోమవారం ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. వైద్యుల సలహాలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ. 20వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, మాజీ ఉప సర్పంచులు ఆవుల రమేష్, రుద్రారపు శ్రీను, ఉపాధ్యక్షుడు నందిపాటి మహేష్, మాజీ వార్డు సభ్యుడు మామిడి నగేష్ గౌడ్, సీనియర్ నాయకులు పెర్క ఈశ్వరయ్య, వరికుప్పల ఎల్లయ్య, చిలువేరు పరమేష్, దేశపాక శ్రవణ్, చుక్క గణేష్, చొల్లేటి సాయిరాం, హెచ్చు నర్సింహా, పొలిమేర దశరథ, ఈరమల్ల దయాకర్, మహమ్మద్ మహమూద్, చొల్లేటి సతీష్, మహమ్మద్ ఉమర్, రుద్రారపు చందు, దేశపాక మధు, నకిరేకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వేలంపాట నిధులపై, ప్రభుత్వ భూములపై శ్వేత పత్రం విడుదల చేయాలి.



**నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త** మండలం ఎల్లారెడ్డి గ్రామం పరిధిలో, ప్రభుత్వ భూమికి సంబంధించి, కొబ్బరికాయల వేలంపాటకు,సంబంధించిన నిధుల పైన, సమగ్ర నివేదిక ఇవ్వాలని గ్రామ సభలో ఎమ్మార్వోను, గ్రామ కార్యదర్శి కోరారు ఎల్లారెడ్డిగూడెం బీఎస్పీ నాయకులు. గత సంవత్సరం, గ్రామానికి కొబ్బరి కాయల నిధులు 60 లక్షల 65 వేల రూపాయలు వచ్చాయని, ఆ వచ్చిన నిధులను, దేనికోసం ఖర్చు చేశారు, ఎందుకోసం ఖర్చు చేశారు అని బిఎస్పీ నాయకులు, గ్రామ ప్రజలు, నిలదీశారు. ఆ నిధుల పైన వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని, గతంలో మరియు ప్రస్తుతం, కొబ్బరికాయ వేలం పాట విషయంలో జరుగుతున్న అవకతవకలను సరిచేసి,ఉన్న నిధుల ను ఎల్లారెడ్డిగూడెంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించాలని బిఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి పైన కూడా, సమగ్ర నివేదిక ఇవ్వాలని,ఉన్న భూమిని ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, స్థలం లేని నిరుపేదలకు పంచాలని ఎమ్మార్వో కోరారు.




## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

*చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త*



పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించడం కోసం పి ఆర్ టి యు టి ఎస్ కృషి చేస్తుందని సంఘం పట్టణ శాఖ అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని అన్నారు. ఈ మేరకు సోమవారం నయాబ్ తహసిల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం కంటి తిరుగు చర్యగా కొన్ని మెరుగులు పెట్టి పాత పెన్షన్ పోలి ఉండేలా చూసే తమ ఉద్యోగులను ఏప్రిల్ ఒకటి నుండి ఏకీకృత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, రాష్ట్రాలను ఈ స్కీములు అమలు చేసే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుగంధర్ రెడ్డి, అంబటి సత్తయ్య, నేలపట్ల సైదులు, శంకర్, విజయలక్ష్మి, కైలాసం, వెంకటేశ్వర్లు, శారద, సతీష్ కుమార్, చైతన్య, మహేశ్వరి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డిని పరామర్శించిన దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 27*



నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని పన్నాలగూడెం కు చెందిన మాజీ సర్పంచ్‌సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాలరాఘవ రెడ్డి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను వారి స్వగృహం వెళ్లి పరామర్శించి దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులుమరియు వారితో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరవోలు ఉపేందర్ రెడ్డి వంటేపాక నక్షత్ యూసుఫ్ చెనగాని రాజశేఖర్ గౌడ్ శ్రవణ్ రెడ్డి అశోక రెడ్డి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ అధికారిగా మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



**నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త** మండలంలోని అన్నిగ్రామాలలోని ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ , భూమి ఆక్రమణలను పరిశీలించడంతో పాటు, గ్రామ ఖాతాలను తనిఖీ చేయడం వంటి విధులను నియమనిబంధలనలకు అనుగుణంగా నిర్వహిస్తూ గ్రామ పరిపాలనా అధికారుల ఆదేశాలపై అప్పీళ్ళను పరిశీలిస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తున్న నార్కట్‌పల్లి మండల రివెన్యూ ఇన్స్‌పెక్టర్ కొండ తరుణ్ ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 76వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి "బెస్ట్ ఎంప్లాయి ఫర్ కమ్మెండేషన్ " సర్టిఫికేట్‌ను అందుకున్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రాక్టికల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 27*

29 నుండి ఫిబ్రవరి 22 వరకు, మార్చి 5 నుండి మార్చి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రాక్టికల్, థియరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారు లను ఆదేశించారు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షల నిర్వహణపై సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమం అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సంవత్సరం నిర్వహించనున్న ఇంటర్మీడియట్ రెగ్యులర్ ,ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల సందర్భంగా ప్రతి ల్యాబ్ లో తప్పనిసరిగా 2 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు .ప్రభుత్వ కళాశాలలో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ?ల్యాబులలో ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తుందని, ప్రైవేటు కళాశాలల్లో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో తప్పనిసరిగా యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని ఒక వేళ లేనట్లయితే ఆ కళాశాలలకు ప్రాక్టికల్ ,థియరీ పరీక్షల కేంద్రాలను రద్దు చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.ఈనెల 29న ఎథికల్, హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ ,30న ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్, ఈనెల 31 మరియు ఫిబ్రవరి 1న ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ పరీక్షలు ఉంటాయని తెలిపారు .ఫిబ్రవరి 3 నుండి 22 వరకు ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ప్రతిరోజు రెగ్యులర్



,ఒకేషనల్ విద్యార్థులకు రెండు పూటల ఉదయం 9 నుండి 12 వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు, బందోబస్తు, జిరాక్స్ కేంద్రాల మూసివేత ,144 వ సెక్షన్ విధింపు, తదితర విషయాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రునాయక్, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వరరావు ,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు

# సిపిఎస్ విధానం రద్దు చేయాలి

**...వాసుదేవరెడ్డి**



**చింతపల్లి,జనవరి27,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ,పిఆర్టియు చింతపల్లి మండల అధ్యక్షుడు వాసుదేవరెడ్డి అన్నారు.సోమవారం పిఆర్టియు చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు భద్రతలేని నేషనల్ పెన్షన్ స్కీమ్లో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్1నుండి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.భద్రతలేని సిపిఎస్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారని,దీని దృష్ట్యా కేంద్రప్రభుత్వం ఏదో కంటితుడుపు చర్యగా కొన్ని మెరుగులు అద్ది పాత పెన్షన్ పోలి ఉండేలా చూసి తమ ఉద్యోగులకు ఈ నెల 1వ తారీఖునుండి యుపిఎస్(ఏకీకృత పెన్షన్ స్కీం)ను అమలు చేయనున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రాలను ఈ స్కీమ్ను అమలు చేయమని కోరే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన పిఎఫ్ఆర్డిఏ మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు ఏ విధమైన పెన్షన్ విధానాన్ని ఎంపిక చేసు కుంటారని ఆప్షన్ కోరగా,సిపిఎస్ విధానం నుండి వైదొలగడానికి అవకాశం వచ్చినప్పటికీ నాటి తెలంగాణ ప్రభుత్వం ఆగష్టు 23,2014న 28 జివో ద్వారా సిపిఎస్ విధానాన్ని కొనసాగించి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, చత్తీస్గడ్, జార్ఖండ్ ,హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేవిధంగా ప్రభుత్వానికి తెలియజేయాలని తహ సీల్దార్కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్ టియు గౌరవ అధ్యక్షులు నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి పిల్లుట్ల చంద్ర శేఖర్, శేషు, పద్మమ్మ, యాదయ్య, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, జగన్, బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర ,జిల్లా ,మండల నాయకులు ,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ అధికారిగా చలపతి

*కట్టంగూర్, జనవరి 27, ప్రభాతవార్త*

కట్టంగూర్ మండల పరిషత్ కార్యాలయంలో పర్యవేక్షకులుగా పనిచేస్తున్న చింతమల్ల చలపతి జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు ఆదివారం గణతంత్ర వేడుకల్లో జిల్లా కేంద్రంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చలపతి ఈ అవార్డును అందుకున్నారు. కాగా చలపతి ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ తో పాటు మండల పంచాయతీ అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఉత్తమ అధికారి ఎంపికైన చింతమల్ల చలపతిని పలువురు అధికారులు, ఉద్యోగులు, వివిధ



పార్టీల నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతలను మరింత పెంచిందన్నారు.

## సిపిఎస్ రద్దుకై మెమోరాండం

**కట్టంగూర్, జనవరి 27, ప్రభాతవార్త** పిఆర్టియుటిఎస్ రాష్ట్ర సంఘ పిలుపు మేరకు భోజన విరామ సమయంలో పిఆర్టియు టీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల డిప్యూటీ తాహసీల్దార్ జె.సుకన్యని కలిసి సిపిఎస్ రద్దుకై మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టియస్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి వెంకట రమణ, సట్టు గోపీ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, అంబటి అంజయ్య,చిన్ని శ్రీనివాస్ ఆల్వాల్ రాధాకిషన్, జిల్లా కార్యదర్శులు వెంకట్ రెడ్డి, దొంత శ్రీనివాస్ రావు, జగదీష్, మండల బాధ్యులు చందపాక నరేష్, మహాలక్ష్మి ,తేజస్వి, తీగల శ్రీదేవి, ఆందోజు నీరజ పాల్గొన్నారు.





## ద్విచక్ర వాహనాల నిలుపుదలతో పాదాచారుల ఇబ్బందులు

**డిండి, జనవరి 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు ఎదురుగా మీసేవ జిరాక్స్ దుకాణాల ముందు మోటార్ సైకిల్స్ రోడ్ వెంబడి నిలిపి ఉంచడం వల్ల పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాదు టు శ్రీశైలం 765 జాతీయ రహదారి వెంబడి ఒకవైపు రోడ్డు మొత్తం మోటార్ సైకిల్స్ నిలిపి ఉంచడం పట్ల రహదారి వెంబడి వెళ్లే వాహనాలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉండడంతో మోటార్ సైకిల్స్ నిలుపుదల పోలీస్ వారు చొరవ తీసుకొని అదుపు చేస్తే బాగుంటుందని పలువురి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# నల్లగొండ వార్త



## జిల్లా పోలీస్ కార్యాలయం గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను పరిశీలన

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 27** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

## జర్నలిస్టులకు అండగా నల్గొండ ప్రెస్ క్లబ్ ఆపదలో ఉన్న జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 27*



నల్గొండ జిల్లా జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని నల్గొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వీడియో జర్నలిస్టు రవిని ప్రెస్ క్లబ్ కార్యదర్శులు వరకాంతం కిరణ్ రెడ్డి, మొహమ్మద్ సయ్యద్ తో కలిసి సోమవారం ఆయన పరామర్శించారు. అనంతరం ప్రెస్ క్లబ్ తరఫున 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. తోటి జర్నలిస్టుకు ఆపద వచ్చిన వెంటనే స్పందించిన సహచర జర్నలిస్టులందరికీ ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టులకు నల్గొండ ప్రెస్ క్లబ్ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఏ ఆపద వచ్చినా ఆదుకునేందుకు ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు నగర భాస్కర్, సోమశేఖర్, వెంకన్న, రాజు, శ్రీను, కనకాచారి, డివి యాదవ్, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**డిండి ,జనవరి 27, ప్రభాతవార్త**



నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు డిండి ఎస్.ఐ రాజు ఒక ప్రకటన తెలిపారు. ఆసక్తిగల యువకులు ఫిబ్రవరి రెండో తేదీలో తమ టీం సభ్యుల జాబితాను స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేయాలని ఆయన తెలిపారు. ఈ పోటీలు మండల స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలో ఉంటాయన్నారు. పూర్తి వివరాలకు పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.

# ప్రజావాణికి 93 దరఖాస్తులు

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 93 దరఖాస్తులు వచ్చాయని సంబంధిత శాఖ అధికారులు దరఖాస్తులు వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల కొరకు అని ఏర్పాట్లు చేయాలని సమంత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు పోలీస్ శాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని సి ఆర్ పి సి సెక్షన్ ప్రకారం 144 సెక్షన్ అమలుపరచాలని జిరాక్స్ సెంటర్ లన్ని బంద్ చేయాలని అధికారులు తమ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ వారు పరీక్షల సమయంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుండి 22 వరకు జరుగుతాయని ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు . ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మరియు 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, తీరి పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, కావున పరీక్ష సమయానికి అన్ని రోడ్లలో బస్సులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్ నందు చదువుతున్న విద్యార్థుల కొరకు వారు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా సంక్షేమ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ వారు నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు పరీక్ష కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను అధికారులు అర్హులైన వారికి అందేలా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డి ఆర్ డి ఓ వివి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్, ఎల్ డి ఎం బాపూజీ, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత ,బిసి అభివృద్ధి అధికారి అనసూయ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, డియమ్ మార్కెటింగ్ శర్మ జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

భువనగిరి, జనవరి 27 ప్రభాతవార్త :

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 42 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 19, హౌసింగ్ 5, వ్యవసాయ శాఖ 4, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 3, మున్సిపాలిటీ 2, మెప్మా, పశు సంవర్ధ శాఖ, సర్వే ల్యాండ్ , పంచాయితీ శాఖ, వైద్య శాఖ, జిల్లా వెనకబడిన తరగతులు శాఖ, రవాణా శాఖ, చేనేత మరియు జౌళి శాఖ ,ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున స్వీకరించారు



కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి శోభ రాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల కోసం సహకారం అందిస్తాం

రామన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు సహకారం అందిస్తామని సామాజికవేత్త సోమేశ్వరరావు స్పష్టం చేశారు. మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమేశ్వరరావు తన సొంత ఖర్చులతో బహుమతులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి వారికి సహకరించాలని కోరారు. అనంతరం దాత సోమేశ్వరరావు అధ్యాపక సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్ బాబు, రమేష్, భద్రయ్య,, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బీబీనగర్ జనవరి 27, ప్రభాతవార్త: ఫిబ్రవరి

7న హైదరాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా కళాకారుల బృందం అధ్యక్షులు కాటేపాక శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దూరి నర్సింగరావు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు విగ్రహం నుండి పోచంపల్లి రోడ్డు వరకు కళాకారుల బృందంతో కలిసి డప్పులతో, ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారుల బృందం అధ్యక్షులు మీసాల గణేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుండి ఒక డప్పు ఒక మనిషి అనే కార్యక్రమంతో హైదరాబాద్ కు వచ్చి లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సందిగారి బసవయ్య, నాయకులు గోసుకొండ సంజీవరావు, బీబీనగర్ కళాబృందం అధ్యక్షులు మంద బాలస్వామి, సోమారం శంకర్, మంచాల నరహరి, మద్దూరు జంగయ్య, చిలకమర్రి బసవయ్య, తిరిగి శ్రీనివాస్, పెట్యం శ్రీను, మనోహర్రావు, దేవరకొండ శ్రీనివాసులు, బాబురావు, ఎమ్మార్పీఎస్ మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.బి.ఎస్.కె. ఆధ్వర్యంలో నెమిల హైస్కూల్ లో వైద్య పరీక్షలు

రాజాపేట, జనవరి 27 ప్రభాతవార్త

రాజాపేట మండలం లోని నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాష్ట్రీయ బాల సంస్థ ఆధ్వర్యంలో వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల చెవి, ముక్కు గొంతు, కంటి, చర్మ సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఎత్తు బరువు నమోదు చేశారు. విద్యార్థులకు తినే ఆహారంలో తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి ఎలా తీసుకోవాలో వివరించారు. వైద్య పరీక్షల్లో గుర్తించిన కొందరు విద్యార్థులను భువనగిరికి రిఫర్ చేశారు. ప్రశాంత్, డాక్టర్ కవిత, సంగీత, అనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రాధా రాణి, సరోజ మహిపాల్ రెడ్డి, మధుసూదన్, వీరస్వామిలు పాల్గొన్నారు.

# రైతు ధర్నా ను విజయవంతం చేయండి

మాడుగులపల్లి, జనవరి 27 ప్రభాతవార్త.



ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా మంగళ వారం, నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద భారతరాష్ట్రసమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ను విజయ వంతం చేయాలని బీఆర్ఎస్ మాడ్గులపల్లి మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య పిల పునిచ్చారు. సోమవారం మండలంలోని ఇస్కభావి గూడెంలో ఆయన మీడియా తో మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలోనిరైతులరుణాలను పూర్తి స్థాయిలో రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసిరైతుబంధు ఆర్థిక సహాయం డబ్బులను వెంటనే రైతుల ఖాతాలలో జామచేసిరైతులు ఎదుర్కొం డిమాండ్ తో నిర్వహించే ఈ ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసన సభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి , మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,మాజీ మంత్రి ,ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన మాజీశాసనసభ్యులు హాజరుకానున్నట్లుఆయ నతెలిపారు. మండలంలో నిబిఆర్ఎస్పార్టీముఖ , మాజీ ప్రజా ప్రతినిధుల ం, కార్యకర్తలు, విద్యార్థి ,మహిళల ం, రైతువిభాగాలనాయ కులుకేసీర్ అభిమానులు రైతులు పెద్ద సంఖ్యలో ఉదయం పది గంటల వరకు అధికసంఖ్యలోవచ్చిధర్నాలోపాల్గొని విజయవంతం చేయాలని, కోరారు.

# పైలట్ గ్రామాల్లో రైతుల ఖాతాలో భరోసా నిధులు

## 82వేల496 మంది రైతుల కు ఉమ్మడి జిల్లా లో 110.92 కోట్లు జ మవిడుద ల

భువనగిరి, జనవరి 27 ప్రభాతవార్త:

ప్రభుత్వం ఎంపిక చేసిన పైలెట్ గ్రామాల్లోని రైతులకు ఎట్టకేలకు ప్రభుత్వం రైతు భరోసానిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 82,496 మంది రైతులకు గాను 110.92 కోట్ల నిధులు రైతు భరోసా పథకం కింద సోమవారం సాయంత్రం రైతుల ఖాతాలో జమ అయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17,578 మంది రైతులకు 26.95 కోట్లు 17 మండలాల్లో పరిధిలో పై లెట్ గ్రామాలుగా ఎంపిక చేసిన రైతుల ఖాతాలో నిధులను జమ చేశారు .అదే నల్లగొండ జిల్లాలో 31 మండలాల పరిధిలో 35568 మంది రైతులకు గాను 46.93 కోట్ల నిధులు రైతు భరోసా స్కీం కింద రైతుల ఖాతాలో జమ అయ్యాయి .సూర్యాపేట జిల్లాలో 23 మండలాల పరిధిలో 29352 మంది రైతులకు గాను 37.84 కోట్ల నిధులు రైతు భరోసా స్కీం కింద రైతుల ఖాతాలో జమ అయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 71 మండలాల పరిధిలోని 71 రెవిన్యూ గ్రామాల్లో రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది .గత కొన్ని రోజులుగా నిరీక్షణను చేసిన రైతులకు కొంత ఉపశమనం కలిగించినట్లయ్యింది.

## ఇందిరమ్మ కాలనీ లో చోరీ

బీబీనగర్ జనవరి 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇందిరమ్మ కాలనీకి చెందిన మాజీ వార్డు సభ్యులు పొట్ట జయమ్మ కుమార్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు తెలిపారు. రెండు తులాల బంగారం 20వేల నగదు వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలిపారు.

## గంగాధర్ స్ఫూర్తితో పనిచేయాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జనవరి 27 (ప్రభాతవార్త*



స్వాతంత్ర సమరయోధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరునగరు గంగాధర్ స్ఫూర్తితో యువత పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. గంగాధర్ ఐదవ వర్ధంతి సందర్భంగా స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద గల ఆయన విగ్రహానికి డిసిసి అధ్యక్షులుకేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో కార్మిక నాయకుడిగా, సర్పంచ్‌గా, పార్టీ అభివృద్ధికి,బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి అండగా ఉంటూ తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన



మహోన్నత వ్యక్తి గంగాధర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు మెరుగు రోశయ్య, తిరునగరు నాగలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు స్కైలాబ్‌నాయక్, సంజీవరెడ్డి,పగిడి రామలింగయ్యయాదవ్, ఉబ్బపల్లి సోములు, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడుముదిరెడ్డి నర్సిరెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, డిసిసిబి డైరెక్టర్‌బంటు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, బొలిశెట్టి గంగాధర్(తిలక్), చల్లా వెంకన్నయాదవ్, ఏడుకొండలు, రాంబాబు, రామయ్య, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మగ్దూంపాషా, ఎండి ఖాదర్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్,టిఆర్ఎస్ నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఇలియాస్‌ఖాన్, మాజీద్, అయిల్ వెంకన్న, తాజా మాజీ కౌన్సిలర్లు చీదెళ్ల శ్రీనివాస్(అయిల్),మలగం రమేష్, ఉదయ్‌భాస్కర్‌గౌడ్, మన్నెం లింగారెడ్డి, సలీంతో పాటు అమృత సత్యం, పత్తిపాటి నవాబ్, చిలుకూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయి

### -యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు హరితేజకృష్ణ

*మిర్యాలగూడ, జనవరి 27 (ప్రభాతవార్త*

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగాదేనబోయిన హరితేజకృష్ణ అన్నారు. మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామంలో హరితేజకృష్ణ అధ్వర్యంలో విద్యార్థులకుపలు రకాల క్రీడాపోటీలను నిర్వహించారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి బొంగరాలకిరణ్, పంచాయతీ కార్యదర్శి ధనావత్ ఝాన్సీ, మట్టయ్యలతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు



కృషి చేస్తున్నట్లుతెలిపారు. నిరుపేదలకు ఆర్థిక సహాయం, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత, ఆశావర్కర్ రాణి, లింగంపల్లి లింగయ్య, అవురెల నర్సయ్య, సీతారాములు, లక్ష్మమ్మ, గ్రామ సిబ్బందిమనీ, మహేష్, ఎలక్ట్రిషన్ నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

*మిర్యాలగూడ, జనవరి 27 (ప్రభాతవార్త*



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి స్థానిక సబ్ కార్యాలయంముందు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అధ్వర్యంలో సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జాతీయ కోర్ కమిటి సభ్యులు దైద సత్యం, ఎమ్మెస్‌పి నియోజవర్గ ఇంచార్జి మచ్చ ఏడుకొండలు మాదిగలు మాట్లాడుతూ జాతిని సంఘటితం చేయడమేకాకుండా, సామాజిక సమస్యలపై పోరాడి వికలాంగుల పెన్షన్ పెంపు, ఆరోగ్యశ్రీ తదితర పథకాల ప్రేరణగా మందకృష్ణ మాదిగ చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయమన్నారు. అనంతరం భాణా సంచా కాల్చి,మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు అహ్మద్‌ఖాన్, వజ్జగిరి అంజయ్య, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎడ్ల రమేష్, రేవూరి ప్రతాప్, అరాపు రాములు, కిరణ్, రవికుమార్, సురేందర్, శంకర్,గోపి, దైద రవికుమార్, పోలేపాక సురేందర్, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, దైద సురేష్, దైద రవి,మణి, కిశోర్, షేక్ రూహిద్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో, తహసీల్దార్ కి వినతి పత్రం అందచేత

*మాడుగులపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త*



.పి ఆర్ టీ యూ (టీ ఎస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ స్థానంలో,యూపిఎస్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీం ) ఏప్రిల్ 01, 2025 న,అమలు చేయుటకు జనవరి 24,2025 న గేజట్ 27 గా, పేర్కొన్నట్లు, తెలంగాణ లో యూపిఎస్ అమలు చేయకుండా ఓపిఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీం ) ను అమలు చేయాలనీ పి ఆర్ టీ యు (టీ ఎస్) మాడ్గులపల్లి మండల శాఖ తరపున,డిప్యూటీ తాహిసీల్దార్ శ్రీదేవి కి వినతిపత్రం అందచేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రేణుక, పిఆర్టీయూరాష్ట్ర బాధ్యులు వేణుగోపాల్ రెడ్డి,మండల అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుఫ్ పాల్గొన్నారు, శ్రీనివాస్ రెడ్డి నాగేశ్వర్ రావు,కుర్ర బిక్షం, ఇస్మాయిల్ , చారి, వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.

## రాజేందర్ కు అభినందనల వెల్లువ

*త్రిపురారం, (ప్రభాతవార్త):*

త్రిపురారం గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి కోడిరె క్క రాజేందర్ ను సోమవారం మండల కేంద్రానికి చెందిన పలువురు అభినందించారు. వరుసగా ఐదవ సారి జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా పాక్స్ మాజీ



చైర్మన్ అనుముల నర్సిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు పిబి రవి, ఏ వెంకటేశ్వర్లు ( పండు) తదితరులు ఆయనకు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలతో పాటు, గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఆయన సేవలు అభినందనీయమని కొనియాడారు

## మిర్యాలగూడ వార్త

## నేడు రైతు ధర్నాను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, జనవరి 27 (ప్రభాతవార్త*



నల్లగొండలోని క్లాక్ టవర్ వద్ద రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా ఈనెల 28న నిర్వహించనున్న రైతు ధర్నాను విజయవంతం చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేనల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటిఆర్ హాజరయ్యే సభకు నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రేపు ఉపాధి హామీ ప్రజావేదిక

### ఎంపిడిఓ శేషగిరిశర్మ

*మిర్యాలగూడ, జనవరి 27 (ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 29న ఉదయం 10గంటలకు చేపట్టిన పనులు, వేతన చెల్లింపులపైఉపాధి హామీ ప్రజావేదిక (ఓపెన్‌ఫోరం) నిర్వహిస్తున్నట్లు మండల ప్రజాపరిషత్ అభివృద్ధికారి శేషగిరిశర్మ తెలిపారు. సోమవారంస్థానికంగా ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 01.4.2023 నుండి 31.03.2024 వరకు మండలంలో 46 గ్రామపంచాయతీలలోమహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సుమారు రూ.4.30కోట్ల వ్యయంతో చేపట్టిన పనులకు సంబంధించి ఈనెల 22 నుండి28 వరకు 14 విడత సామాజిక బృందాలు ఆయా గ్రామాలలో పర్యటించి ఉపాధి హామీ పనుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ అనంతరం నిర్వహించినగ్రామ సభల నివేదికలను ఈ ప్రజావేదికలో తెలియజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి..పన్నుల వసూలు ముమ్మరం చేయాలి

### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, జనవరి 27 (ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ఆస్తి, నల్లా పన్నుల వసూలు ముమ్మరం చేయాలని మిర్యాలగూడసబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ అధికారులు,సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ గృహ, దుకాణాల సముదాయం, అపార్ట్‌మెంట్లు, మాల్స్ పెండింగ్ బకాయిలు లేకుండా వసూలు ఈనెల 28 నుండి ప్రారంభించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పెండింగ్ లేకుండా చూడాలన్నారు.పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకుఅంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి,టిపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ధనుంజయ, హెల్త్ అసిస్టెంట్ జాఫర్, జెఎ శంకర్‌తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రసన్నరాజ్

*కట్టంగూర్, జనవరి 27, ప్రభాతవార్త*

తెలంగాణ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ అన్నారు. సోమవారం కట్టంగూర్ లో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పథకాల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభలు ప్రజల ఆర్తనాధాలతో రణరంగాన్ని తలపించాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దగా కోరు విధానాలను అడుగడున గ్రామసభల సాక్షిగా తెలంగాణ ప్రజలు బట్టబయలు చేశారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో ఆరు పథకాలను అమలు చేస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే హామీలను తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. నల్లగొండలో నిర్వహించే రైతు మహాధర్నాలో నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, నాయకులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుండాల మల్లేష్, చిట్యాల రాజిరెడ్డి, ముప్పిడి యాదయ్య, మేకల రమేష్, కొప్పు రాములు, చింత నాగార్జున, గద్దపాటి నర్సింహ్మా, నిమ్మనగోటి శివ, కన్నెబోయిన మధు, చింత ముత్తయ్య, పెరికె నగేష్, గద్దపాటి వెంకన్న, రేకల రాజు, చిట్టి మల్ల నర్సింహ్మా, దండు చంద్రయ్య, బండారు గోపాలకృష్ణ, మహేశ్వరం వెంకన్న, కట్ట జానీ, అనంతుల సతీష్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గోగు బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు పథకాల లబ్ధిదారుల ప్రాథమిక ఎంపిక

*నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 4 పథకాల అమలుకు ఎంపికైన లబ్ధిదారుల గణంకాలను ప్రకటించారు.రైతు భరోసా పథకానికి 360 రైతులు, 870 ఎకరాలకు గాను 52,20,000 రూపాయలు ప్రతి సీజన్‌కు కేటాయించారు, మొత్తం 165 రేషన్ కార్డులు, 42 మందిని ఆత్మీయ భరోసా పథకానికి, 271 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళకు ఎంపిక చేశారు.ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విన్యేరేడుచర్ల జనవరి 27 ప్రభాతవార్త ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ అన్నారు, సోమవారం ఆయన ఇంటర్ విద్య లో విద్యార్థుల చేర్పింపుల లోభాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ. విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని, మంచి నాణ్యమైన విద్యని అందిస్తామని చెప్పారు. కళాశాలలో అన్ని వసతులు సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులు గమనించి ప్రైవేటు మోజు నుంచి బయటికి రావాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు తో చర్చించి విద్యార్థుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, ప్రణతి కేఎల్ నరసింహారావు, కర్నాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ అధికారుల ఎంపిక

*నేరేడుచర్ల జనవరి 27 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న అధికారులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారులుగా ఉద్యోగుల ుగా ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందుక ోన్నారు, ఉత్తమ తహసిల్దార్ గా నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు, ఉత్తమ ఆర్ ఐ గా నరసయ్య లు ఎంపిక కాగా తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు, బి ఆర్ఎస్ నాయకులు రాపోలునవీన్, ఎన్ ఆర్ ఐ ఒంటెద్దు పిచ్చిరెడ్డి, సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున, హేమ్లా నాయక్, మలిగిరెడ్డి రాంరెడ్డి, దీప్లా నాయకులు సన్మానించారు, ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డిని మున్సిపల్ పాలకవర్గము సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ శ్రీనాథ్ ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక కాగా వైద్యాధికారి పున్న నాగిని, సిహెచ్ఓ శ్రీనివాస్ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉత్తమ అధ్యాపకుడిగా నేరేడు చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలఅధ్యాపకుడు మద్దిమడుగు సైదులు ఎంపిక కాగా ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ సిబ్బంది అభినందించి సన్మానించారు, నేరేడుచర్లలో వివిధ శాఖలలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావడం పట్ల ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు పలువురు అభినందనలు తెలిపారు

# గాయపడిన మహిళలకు వాసవి వనిత క్లబ్బుల చేయూత

*నేరేడుచర్ల జనవరి 27 ప్రభాతవార్త*

నేరడుచర్లకు చెందిన నిరుపేదబండి కోటేశ్వరి ఇటీవల ప్రమాదానికి గురికాగా ఆసుపత్రి ఖర్చుల కోసం సోమవారం వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షుడు ఈగా శ్రీనివాసరావు వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత డిస్టిక్ హెల్త్ ఇన్చార్జిరాచకొండ శ్రీనివాస రావు డిస్టిక్ అమ్మ గౌరవం ఇన్ చార్జి కంది బండ శ్రీనివాస రావు క్లబ్ మాజి అధ్యక్షులు పాలువాయి కృష్ణమూర్తి వుటుకురి నటరాజు క్లబ్ సభ్యులు గుండాసత్యనారయణ పోతుగంటి సత్యం గజ్జల కోటేశ్వరరావు పోలిశెట్టి వెంకటేశ్వర్లు యంకరు వెంకటశ్వర్లు పద్మ తదితరులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాల ఆర్ సి ఓ రాంబాబుకు ఘన సన్మానం

*నేరేడుచర్ల జనవరి 27 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంకు చెందిన చింతమల్ల రాంబాబు పదోన్నతి పై ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాత్మ జ్యోతి బా రావు పూలే గురుకుల పాఠశాల ఆర్ సి ఓ గా నియమితులైనందుకు స్థాని కపడవ వార్డు యువకులు ఘనంగా సన్మానించారు. రాంబాబు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తూ అనతి కాలం లోనే మహాత్మ జ్యోతి బా రావు పూలే గురుకుల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సి ఓ గా పదోన్నతి పై ఉన్నత ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన చింతమల్ల రాంబాబు ను ఆయన తల్లిదండ్రులు చింతమళ్ల సైదులు కోటేశ్వరమ్మ, భార్య ప్రీతి కి స్థానిక యువకులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆర్.సీ.ఓ రాంబాబు మత్లాడుతూ తానుఈ స్థాయి కి వచ్చాను అంటే అన్ని విధాలుగా నా కుటుంబ సభ్యుల తోడ్పాటు అందించడం కష్టపడి చదవడంప్రతి అవకాశాన్ని ఉపయోగించు కొంటూ ఖమ్మం జిల్లా బీసీ గురుకుల ఆర్ సి ఓ గా పదవిని చేపట్టటం జరిగిందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బొల్లెద్దు నాగరాజు పవిత్ర కామళ్ళ రామకృష్ణ, బైరం మధు,అంగరాజు సతీష్,చండమల్ల నవీన్,చందమల్ల గోపి,పగడాల మహేష్,వాస మధు,కడమంచి కరుణాకర్,సాంబ, సామా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

*నేరేడుచర్ల జనవరి 27 ప్రభాతవార్త*

ఈనెల 31న వరంగల్ లోని హంటర్ రోడ్డులో సంతోషిమాత దేవాలయ వద్దగల సిమెంట్ అండ్ ఐరన్ సిండికేట్ కార్యాలయంలో నిర్వహించే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు, సోమవారం ఆయన నేరేడుచర్ల లో తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ బీసీ కులాల్లో అత్యంత వెనకబడిన కులమైన రజకులను ప్రభుత్వం చేయూత అందించి ఆదుకోవాలని, ఎస్ సి కులాలకు ఇచ్చే అన్ని రకాల రిజర్వేషన్లు రజకులకు కూడా వర్తింపజేయాలని, అన్ని జిల్లా కేంద్రాలలోరజకుల సంక్షేమ భవన్ లు నిర్మించాలని కోరారు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణలలో ఏ ఏ కులాల సంఖ్య ఎంత అని తేల్చి ఆయా నిష్పత్తుల ప్రకారం స్థానిక సంస్థలలో విద్యా వైద్య రంగాలలో ఉపాధి ఉద్యోగాలలో అంతే దామాషా క్రమంలో రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా చిలకల రాజు శ్రీను, బీసీ విద్యార్థి సమాఖ్య జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, రెడ్డిపల్లి నాగరాజు, రెడ్డిపల్లి బిక్షం, ఎడెల్లి కాశయ్య చిలక రాజు అచ్చయ్య, అక్కినపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు






# చెడపంగు సాయి నవీన్‌కు పెయింటింగ్ విభాగంలో అవార్డు

## - ఎస్సీ గురుకులంలో 8వ తరగతి చదువుతున్న సాయి నవీన్

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 27 ప్రభాతవార్త*





హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్ర పరిధిలో ప్రస్తుతం మిట్స్ కళాశాల సమీపంలో నిర్వహిస్తున్న ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థి చెడపంగు సాయి నవీన్‌కు సిక్స్త్ ఇంటర్నేషనల్ యంగ్ అండ్ చైల్డ్ ఆర్ట్ కాంపిటేషన్-2025 అవార్డ్ లభించింది. చెడపంగు సాయి నవీన్‌కు ధాలీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్అండ్ క్రాఫ్ట్ భువనేశ్వర్‌వారి ఆధ్వర్యంలో 2024 డిసెంబర్‌లో నిర్వహించిన ధాలీ ఆర్ట్ ఫెస్టివల్ పోటీలో కేటగిరి సి విభాగంలో బెస్ట్ ఆర్ట్ అవార్డును పొందారు. ఫిబ్రవరి 23న ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు నవీన్‌కు ఈ అవార్డ్‌ను అందజేస్తారు. అయితే గతంలో నవీన్ రంగోత్సవ్ ముంబై వారు నిర్వహించిన పోటీలో అంతర్జాతీయ స్థాయిలో 3వ స్థానం పొంది ఒక జాతీయస్థాయి అవార్డు సైతం పొందాడు. చెడపంగు సాయి నవీన్ నియోజకవర్గం లోని గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామానికి చెందిన విద్యార్థి కాగా అవార్డు పొందిన నవీన్‌ను ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వర్లు,హౌస్ మాస్టర్ వెంకన్న,ఆర్ట్ టీచర్ డాక్టర్ నాగజాను సూరేపల్లితో పాటు విద్యార్థి తల్లి దండ్రులు సైదులు శైలజ అలాగే బంధువులు,ఉపాధ్యాయులు ప్రశంసించి అభినందనలు తెలిపారు.

# ఉత్తమ ఉద్యోగిగా అవార్డ్ పొందిన సమ్మెట అశ్విని

## - పలువురి అభినందనలు

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 27 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సమ్మెట సుబ్బరాజు కుమార్తె సమ్మెట అశ్వినికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ రాంబాబు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిని అవార్డు, ప్రశంసాపత్రం అందించారు. కాగా సమ్మెట అశ్విని ప్రస్తుతం ఎస్సీ కార్పోరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఆమె గతంలో డిప్యూటి తహసిల్దార్‌గా నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో పని చేశారు. అశ్వినికి ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం పట్ల వారి బంధువులు,స్థానికులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

*నార్కట్‌పల్లి, జనవరి 27 ప్రభాతవార్త*

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలో నార్కెట్పల్లి మండలం షాపెల్లి గ్రామానికి చెందిన గోలి శ్రావణి పండ్లు మరియు చీరలు పంపిణీ చేయడం జరిగినది.కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,తిరుగుడు రవి యాదవ్ , జాల సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజపేటలో భజన

రాజాపేట, జనవరి 27 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో హరే రామ నామ జప యజ్ఞం నిర్వహించారు. అదరాసుపల్లి శ్రీధర శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ భజన కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సోమసాని చంద్రం, ఆడెపు శేఖర్, చామకూర భద్రయ్య, సంధిల భాస్కర్ గౌడ్, నాళ్ల శేఖర్, బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ తదితరులున్నారు.



ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. రాజపేట మండలం నమిల గ్రామానికి చెందిన డాక్టర్ పునునాల శివహరి రమణ, డాక్టర్ పరిమళ కుటుంబ సభ్యులు ప్రసాదాన్ని అందజేశారు. ప్రసాద దాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## యాదగిరి గుట్ట వార్త

## కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న ప్రభుత్వ విప్

తుర్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన గర్దాస్ నాగమణి కూతురు మనోశాకు కళ్యాణ లక్ష్మి చెక్కును ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో అందజేశారు.



అనంతరం వాసాల మరి గ్రామానికి చెందిన మెరుగు లక్ష్మీనారాయణకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు, నాయకులు నాగపురి రమేష్, పోగుల నర్సింలు, పోగుల శ్రీనివాస్, దొమ్మాట రాజు, పోతరాజు బాబు ,బూసి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

రాజాపేట, జనవరి 27 ప్రభాతవార్త.



నలగొండ రైతు మహా ధర్నాకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ కోరారు సోమవారం రాజపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం ఉదయం రాజపేట మండలం నుండి భారీగా బయలుదేరుతున్నట్లు చెప్పారు. రైతు భరోసా సంబంధించిన డబ్బులు రాత్రి 12:30 తర్వాత రైతు ఖాతాలో పడతాయని ముఖ్యమంత్రి చెప్పి మరోసారి రైతులను మోసం చేశాడన్నారు. రేవంత్ రెడ్డి సర్కారుపై శాపనార్థాలు పెడుతూ బ్యాంకు దగ్గర నుండి రైతులు వెనుతిరిగి వెళ్ళిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బేడిదే వీరేష్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల భాగ్యలక్ష్మి, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, కోఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, నరసయ్య, అంకతి సుదర్శన్, అంకతి వెంకటేష్, అంకతి నరసయ్య, మొతే నర్సింలు, గోలన కిష్టయ్య, పులంగారి శేషాద్రి, మంచాల రాములు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రాక్షస పాలన అంతం కావాలని చూస్తున్నాం

తుర్కపల్లి, జనవరి 27ప్రభాతవార్త

_ముఖ్యమంత్రి రాక్షస పాలన అంతం కావాలని చూస్తున్నామని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రి గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రాన్ని ఉద్దేశించి 17 నిమిషాలు మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి 40 వేల కోట్లు తెచ్చి ఏమి చేయలేదని తెలంగాణ పరువును తీస్తున్నారని అన్నారు. కేటీఆర్ ఎన్నో దేశాలకు వెళ్లి నిధులు తెచ్చి 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇప్పించి కంపెనీలు ఏర్పాటు చేశారని అన్నారు. విదేశాల్లో చదివి పర్యటించి హైదరాబాదును ప్రపంచంలో అగ్ర గ్రామీణ నిలిపారని అన్నారు.తెలంగాణ గౌరవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తీస్తున్నారని అన్నారు .రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, బద్దు నాయక్, ప్రతిపా రాజేష్, భాస్కర్ నాయక్, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్, మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, సింగం వెంకటేశం, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొండ్రముత్యాలు, నాయకులు రాసాల ఐలేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సాగునీటిపై బీర్ల ఐలయ్య మాటలు నిలబెట్టుకోవాలి

రాజపేట, జనవరి 27 ప్రభాతవార్త



ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ నెరవేర్చకుని రాజపేట మండలానికి సాగునీరు అందించాలని లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి ప్రజల ఆవేశానికి గురికాక తప్పదని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ హెచ్చరించారు. సోమవారం రాజపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన రైతులతో కలిసి మాట్లాడారు. కడుపు నొప్పితో రైతులు నిరసన వ్యక్తం చేస్తుంటే హేళన చేయడం పోలీసులతో అణిచివేసే ప్రయత్నం చేయడం న్యాయం కాదన్నారు. కాళేశ్వరం 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి సాగునీరు గొలుసు కట్టు చెరువులకు నీరు అందించే వరకు ఉద్యమ ఆగదన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బేడిదే వీరేష్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల భాగ్యలక్ష్మి, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, కోఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, నరసయ్య, అంకతి సుదర్శన్, అంకతి వెంకటేష్, అంకతి నరసయ్య, మొతే నర్సింలు, గోలన కిష్టయ్య, పులంగారి శేషాద్రి, మంచాల రాములు తదితరులు పాల్గొన్నారు. సాగునీటి జనాల కోసం ఈ సందర్భంగా నినాదాలు చేశారు.

## పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ వినతి పత్రం అందజేత

.ఆలేరు జనవరి 27 ప్రభాతవార్త

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆలేరు పి ఆర్ టి యు టి ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆంజిరెడ్డి కి సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి, ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని, అన్నారు. రద్దు అయ్యేంతవరకు పిఆర్టియు సంఘం ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాని జోసెఫ్, రాష్ట్ర అసోసియేట్



అధ్యక్షులు బస్వాక రాములు, ఆకుల వేణుగోపాల్, సత్యనారాయణ రెడ్డి , పూల నాగయ్య, చామల శ్రీధర్, లక్ష్మణ్, సైదులు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ నైపుణ్యాలపై విద్యార్థులకు వర్క్ షాప్

ఆలేరు, జనవరి 27 ప్రభాతవార్త

ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం ఇంగ్లీష్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంటర్వ్యూ నైపుణ్యాల గురించి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలోని వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీషు శాఖ అధ్యాపకులు సహజ ఇంటర్వ్యూలో పాటించాల్సిన పద్ధతుల గురించి పి. పి. టి. ప్రదర్శన ద్వారా వివరించారు. ఇంటర్వ్యూ కి వెళ్లేటప్పుడు ఉండాల్సిన డ్రెస్ నియమాలు, ఇంటర్వ్యూలో అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన విధానం గురించి పి. పి. టి. లో వివరించారు. ఎంపిక చేయబడిన విద్యార్థులకు నమూనా ఇంటర్వ్యూలు నిర్వహించి నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడానికి తగిన సలహాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని ఆరంభించిన ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ రాజారాం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అవసరమైన వర్క్ షాప్ ఏర్పాటు చేసినందుకు ఇంగ్లీష్ శాఖను అభినందిస్తూ ఈ నెల 30 వ, తేదీన కళాశాలలో జరిగే మెగా జాబ్ మేళాకు ఈ వర్క్ షాప్ సన్నాహకంగా ఏర్పాటు చేయబడిందనీ, విద్యార్థులు దీనిని ఉపయోగించుకొని తమని తాము ఇంటర్వ్యూకి సిద్ధం చేసుకోవాలని కోరారు. నమూనా ఇంటర్వ్యూలు నిర్వహించిన బాటనీ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్నీ సౌజన్య తో పాటు ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ నాగమణి, డాక్టర్ రవీందర్, వెంకటేశ్వర్లు, బాలలక్ష్మి ఇతర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైలు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు

ఆలేరు జనవరి 27 ప్రభాతవార్త

ఆలేరుపురపాలిక పరిధిలోని బీసీ కాలనీకి చెందిన మరియాదాస్ సోమవారం రాత్రి రైలు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. మరియాదాస్ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల .. మరియాదాస్ రాత్రి 7.30 గంటల సమయంలో బహిర్భూ కానీ ఇంటి నుంచి వెళ్లాడు కాలనీ పక్కనే ఉన్న రైల్వేట్రాక్ను దాటుతున్న క్రమంలో



కాజీపేట నుంచి సికిందరాబాదు వైపు వెళుతున్న గుర్తు తెలియని రైలు ఢీకొట్టింది. దింతో మరియాదాస్ ఎడమకాలు మోకాలి కింది భాగం పూర్తిగా తెగిపడింది. పరిస్థితి విషమయంగా ఉండడంతో 108 అంబులెన్సు లో భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు

## గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

### పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

*నూతనకల్.. జనవరి 27 (ప్రభాతవార్త).*

.గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని పి ఏ సి ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధితోపాటు గ్రామాలలో నివసిస్తున్న పేద ప్రజల ప్రగతికై నిరంతరం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,



గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల లింగయ్య, కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి అశోక్, రాచకొండ అయోధ్య, గంట నరేష్, గంట రామకృష్ణ, కరెడ్ల లక్ష్మయ్య, మహేష్, బాదావత్ రవి, మధుకర్, మ ధుసూదన్, మల్సూర్, వెంకన్న, బాపులాల్, అన్నమయ్య, ఇండ్ల ప్రసాద్, జ్యోతి, దర్గాబ్బా, భీముడు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలు అభినందనీయం

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అభినందించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో వెబెక్స్ వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి అధికారుల కృషి మరియు ప్రతిష్టాత్మక పనితీరును కలెక్టర్ ప్రశంసించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో కొన్ని తప్పులు జరిగినట్లు దృష్టికి రావడం జరిగిందని అధికారులు జాగ్రత్తగా పరిశీలించాలని, అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అందాలని కలెక్టర్ తెలిపారు. ఆహార భద్రత కార్డులు కొరకు సోషల్ ఎకనామిక్స్ సర్వే, మీసేవ, ప్రజా పాలన లో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి ఇవ్వాలని ఉద్యోగులు, ఇన్కమ్ టాక్స్ కట్టే వారి దరఖా స్తులు రిజ క్ట్ చేయలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కూడా ఒక కుటుంబానికి ఒక ఇల్లు ఒక కుటుంబంలో ఇద్దరికీ మంజూరు చేయవద్దని పరిశీలించి అర్హులకు మాత్రమే ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు .ఈ నాలుగు సంక్షేమ పథకాల అమలులో అర్హులకు మాత్రమే అందేలా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి




సంక్షేమ పథకాలు అందుతాయని ఇంకా దరఖాస్తు చేసుకోని వారు ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజా పాలన సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, డి ఆర్ డి ఓ వివి అప్పారావు, డిఇఒ అశోక్ ,పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్ ,మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, డీఎస్ఓ రాజేశ్వరరావు, డి డబ్ల్యు నరసింహారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, ఇండస్ట్రియల్ అధికారి సీతారాం నాయక్ , అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కుంచం సంధ్య జ్ఞాపకర్థం విద్యార్థులకు బహుమతులు

*మాడుగులపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త).*

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇందుగుల, ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు, కుంచం సంధ్య జ్ఞాపకర్థం బహుమతుల ప్రధానం చేసిన తోటి విద్యార్థిని, విద్యార్థుల మిత్ర బృందం, ఈ వారు మాట్లాడుతూ, మాతో పాటు చదువుకున్న కుంచం సంధ్య, అనుకోకుండా మా మధ్య లేకపోవడానికి, చింతిస్తూ,, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఆమె జ్ఞాపకార్థం, ఇందుగుల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బహుమతులను, ప్రధానోపాధ్యాయులు, పద్మావతి, భిక్షం ల చేతుల మీదుగా ప్రదానం చేశారు, ఈ కార్యక్రమం లో, సంధ్య మిత్రులు ,కొడదల



లింగస్వామి, దారమళ్ల నాగరాజు, చెరుకు సతీష్, నాగెల్లి వెంకన్న బాల్నే నాగిరెడ్డి నాగిరెడ్డి నర్సింహా, కామల్ల శ్రీనివాస్, కొడదల శంకర్, పందిరి కళ్యాణ్, ఎర్ర రవి చింతపల్లి సతీష్, ఇండ్ల రవి, పుట్ట నాగయ్య, పందిరి రాజేశ్వరి, పందిరి అనిత, యాట మమత, చింతమల్ల నాగమ్మ, వంగూరి సంధ్య, కుంచం స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## ఐడియల్ ఉన్నత పాఠశాలలో బహుమతుల ప్రదానోత్సవం

*మేళ్లచెరువు జనవరి 27 (ప్రభాతవార్త*



స్థానిక ఐడియల్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఐ పరమేష్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మేళ్లచెరువు మండలం క్రీడారంగంలో అగ్రస్థానంలో ఉండాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో సముద్రాల రమణకుమార్‌తోపాటు ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడారంగంలో శ్రద్ధ చూపాలి

*మేళ్లచెరువు జనవరి 27 (ప్రభాతవార్త*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాకుమానువెంకటరెడ్డి మా ట్లాడుతూ విద్యార్థులంతా చదువులతోపాటు క్రీడారంగంలో కూడా శ్రద్ధ చూపాలని కోరారు. భారత గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల్లో 4 రోజులపాటు సాగిన ఆట ల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులందరికీ బహుమతులను అందజేశారు. బహుమతుల దాత కీ.శే.మిడెం వెంకటరెడ్డి కుమారుడు సైదిరెడ్డి తన తండ్రి పేరు మీదు గా బహుమతులను విరాళంగా ఇచ్చారు. బహుమతుల దాతను పాఠశాల తరపున అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొనగంట్ల నారపురెడ్డి, సాముల శ్రీనివాసరెడ్డి, మిడెం శ్రీనివా సరెడ్డి, ఉపా ధ్యాయు లు, స్కూల్ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




## మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లకు సన్మానం

*తిరుమలగిరి జనవరి 27 (ప్రభాతవార్త).*



తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములు మరియు కౌన్సిలర్లకు సోమవారం నాడు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జనవరి 26 ఆదివారంతో వారి పదవీకాలం ముగియడంతో సోమవారం నాడు మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్ లకు మున్సిపల్ కమిషనర్ వెంకట మణికరణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు సన్మాన గ్రహీత మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు ఎంతో ఆనందంగా ఉందని ఆమె అన్నారు నాలుగు సంవత్సరాలు కౌన్సిలర్ గా ఉండి ఒక సంవత్సరం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సహకారంతో తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ అవకాశం వచ్చి తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్గా ఉండి సేవ చేశానని ఇలాంటి భాగ్యం కలిగినందుకు మున్సిపల్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు వృత్తిరీత్యా ఏదైనా పొరపాటు జరిగినట్లయితే క్షమించాలని ఆమె కోరారు ఉద్యోగుల పట్ల ఎప్పుడైనా ఆవేశంతో మాట్లాడిన మాటలకు ఎవరు బాధపడకూడదని ఆమె కోరారు మళ్లీ అవకాశముంటే ప్రజల మధ్యనే ఉంటూ మల్లోసారి మున్సిపాలిటీకి కౌన్సిలర్గా గెలిచి ప్రజలకు సేవ చేస్తానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

*మద్దిరాల /జనవరి 27: (ప్రభాతవార్త:*



ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సోమవారం నాడు ఉదయం 8గంటల సమయంలో జీ కొత్తపల్లి గ్రామంలో పట్టుకున్నట్లు ఎస్ ఐ వీరన్న తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని జి కొత్తపల్లి గ్రామానికి చెందినబొబ్బిలి బయ్యాయ్య తండ్రి కాంతయ్య అను అతను తన సొంత ట్రాక్టర్ తో ఇంజన్ నెంబర్ గిళ్29గిత7620 గల ట్రాక్టర్ జి కొత్తపల్లి పాలేరు వాగు నుండి మద్దిరాల గ్రామంకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా జీ కొత్తపల్లి గ్రామం వద్ద పట్టుకొని ట్రాక్టర్ ను సీజ్ చేసి బొబ్బిలి బయ్యాయ్య పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా మండలంలో ఎవ్వరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని అన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు జనవరి 27 (ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రు ద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్ రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘన సన్మానం

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

సూర్యాపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం హాజరు కాగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడిచిన ఐదు సంవత్సరాలు సూర్యాపేట పట్టణ అభివృద్ధికి నాకు సహకరించిన కౌన్సిల్ పాలకవర్గానికి మున్సిపల్ అధికారులకు శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పాలకవర్గం సూర్యాపేట చరిత్రలోనే ఎంతో ఆదర్శంగా ఉంటుంది అని అన్నారు. ఎందుకంటే కరోనా వ్యాధి వ్యాపిస్తున్న లెక్కచేయకుండా ప్రజల్లో ఉండి ప్రజల ప్రాణాలు కాపాడి అదేవిధంగా ఎన్నో నిలిచిపోయే ఉన్నత కార్యాలయాలు, మెడికల్ కాలేజ్ మినీ ట్యాంక్ బండ్ లాంటివి మరెన్నో నిర్మించి సూర్యాపేటకు బహుమతిగా అందించాము అని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజల్లో ఎలా ఉన్నారో ఇకపై కూడా ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలను నెరవేరుస్తూ మరల ప్రజల ఆశీర్వాదాలతో విజయం సాధించి కౌన్సిల్ పాలకవర్గంలో నిలుస్తారని ఆశిస్తున్నాను అని



అన్నారు. తదన అనంతరం కౌన్సిలర్ అందరూ వారి వారి అనుభవాలను తెలియజేస్తూ వారిని గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్ల పదవీకాలం తీరిన మీరు చింతపడాల్సిన అవసరం లేదు మీరు ప్రజలకు అధికారులకు మార్గదర్శకులుగా ఉంది ప్రజల సమస్యలు ఎప్పుడు తీసుకువచ్చిన వాటిని నెరవేర్చుటకు నేను మా అడ్మినిస్ట్రేటివ్ మీకెప్పుడు అందుబాటులో ఉంటాము అని కమిషనర్ అన్నారు. తదనంతరం గౌరవ కౌన్సిలర్లు అందరికీ సన్మానం చేసి వారి చిత్రపటాలను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఈ ఈ కిరణ్, డి ఈ సత్య రావు, రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ ఐ గౌస్, టిపిఓ సోమయ్య, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ప్రసాద్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేవరి లచ్చమ్మ మృతదేహానికి నివాళులర్పించిన కుంభం సతీష్

తిరుమలగిరి జనవరి 27 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో దేవరీ లచ్చుమ్మ అనారోగ్యకారణాల వలన సోమవారం నాడు మరణించారు ఆ వి షయం తెలుసుకొని, పూలమాలు వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన కుంభం సతీష్ గౌడ్ ఆయన వెంట తిరుమలగిరి కాంగ్రెస్ మండల నాయకులు తది తరులు ఉన్నారు.

# దారమల్ల మధు మృతి బాధాకరం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య

మోతె.. జనవరి 27 ప్రభాతవార్త



..మండలంలోని నేరేడువాయి గ్రామానికి చెందిన సీనియర్ బి ఆర్ యస్ నాయకుడు కండక్టర్ వెంకన్న తనయుడు మధు మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు . సోమవారం మధు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు .ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు , సొసైటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, హనుమాన్ చారి, కుక్క బిక్షం, సతీష్, బొజ్జ నాయక్, సర్వ నాయక్, ఎల్. శ్రీను, గోవర్ధన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మృతి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబానికి ఆర్థిక సాయం

రాజపేట, జనవరి 27 ప్రభాతవార్త.

రాజాపేట మండలం కొత్త జాల గ్రామ పంచాయతీ సిబ్బంది గంధ మల్ల మల్లయ్య అనారోగ్యము తో మరణించగా సోమవారం ఆ కుటుంబానికి కొత్త జాల ఫౌండేషన్ తరపున ..15000/ రూపాయలు కుటుంబానికి గ్రామపంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా అందచేసారు.

# ఆర్థిక సాయం అందచేత

.మాడ్గులపల్లి, జనవరి 27 ప్రభాత వార్త.

ఇటీవల తోపుచర్ల గ్రామంలో, అనారోగ్యం తో, మరణించిన, గున్రెడ్డి వెంకట్ రెడ్డి, నిమ్మల రాములమ్మ, కేసాని వెంకన్న ల, కుటుంబాలను స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి సోమవారం మృతుల కుటుంబాలను పరామర్శి, మృతులు కేసాని వెంకన్న, నిమ్మల రాములమ్మ, కుటుంబాలకు ఒక్కొక్కరికిచెరో ఐదు వేల, చొప్పున, పదివేల రూపాయలను అందజేశారు. తోపుచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నానంటూ ఆపన్నహస్తం అందించి అండగా ఉంటూ అవసరమైన ఆర్థిక సహాయం అందించి ఆడుకుంటున్న యువ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి ఔదార్యాన్ని పలువురు అభినందిస్తుండగా, బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తాజామాజీ సర్పంచ్ మంగ యాదగిరి, నాయకులు మంగ అంజనేయులు, నన్నెబోయిన లింగయ్య, నాగిళ్ళ లింగయ్య, మంగ శ్రీనివాస్, రాచూరి యాదగిరి, కేసాని సుజాత తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ప్లేట్లు గ్లాస్ లు పంపిణీ

రాజపేట, జనవరి 27 ప్రభాతవార్త.

రాజాపేట మండలం నమిల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం 76 వ, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు పరీక్ష పాడ్లు పెన్నులు భోజనం చేసేందుకు ప్లేట్లు, గ్లాసులు, వేముల కావ్య జ్ఞాపకార్థం సార్గమ్మ గణేష్ యూత్ అందజేశారు. పదవ తరగతి చదువుతున్న వేముల కావ్య అనుకోకుండా అకాల మరణం చెందిన సందర్భంగా కావ్య జ్ఞాపకార్థంగా హైస్కూల్లో ప్రైమరీ స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు తినే ప్లేటు గ్లాసులు పెన్నులు నమిల సార్గమ్మ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థునులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సార్గమ్మ గణేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

వేములపల్లి, జనవరి 27 ప్రభాత వార్త

:వేములపల్లి గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్షయమని సెట్టిపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లా వెంకటయ్య అన్నారు. సోమవారం శెట్టిపాలెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ 10 లక్షల నిధులతో రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఇచ్చినటువంటి రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు తప్ప మరి టిఆర్ఎస్ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆయన విమర్శించారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలు గాని, పట్టణాలు సైతం అభివృద్ధికి ఆమని దూరంలో ఉందన్నారు. తిరిగి మరల 2024 లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పేద ప్రజల సంక్షేమమే మా దేయంగా పనిచేస్తుంటే టిఆర్ఎస్ నాయకులు లేనిపోని విమర్శ చేస్తూ వారి స్థాయిని వారే దిగదార్చుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తధానంతరం వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధిని చేస్తుంటే చూసి ఓర్వలేకపోతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 10 లక్షలు మంజూరు చేయడంతో గ్రామ ప్రజలు అర్శిస్తున్నారని ఆయన కొనియాడారు. అంతేకాకుండా సెట్టిపాలెం గ్రామంలో ముందు ముందు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధిని ఎంతో పురోగతి సాధిస్తామని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పుట్టల కురుపయ్య, తాజా మజా ఎంపీటీసీ పల్ల వీరయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుసిరెడ్డి వెంకటరెడ్డి, కందిమల్ల సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పళ్ళ వీరయ్య, ఇరుగు వెంకటయ్య, బొంత పుల్లయ్య, లక్ష్మీ నరసయ్య, ధూపాటి వెంకటేశ్వర్లు, పెదమం చంటి, అధికారులు పంచాయతీ సెక్రెటరీ నవీన్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ బిందు, బిల్ కలెక్టర్ ఎలమందయ్య, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు

# చదువుల తల్లికి ఆర్థిక సాయం అందించిన ఎగమాటి రామిరెడ్డి

మోత్కూర్ జనవరి 27 ప్రభాతవార్త

మోత్కూర్ మండలం దాచారం గ్రామానికి చెందిన కామిడ్ల ప్రమీల వెంకటయ్య (లే) ల కూతురు స్వాతి పై చదువుల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా ఇంటి పెద్ద దిక్కు స్వాతి తండ్రి గతంలో చనిపోవడంతో తల్లీ ప్రమీల కూలి పని చేస్తూ కూతురు చదువుకై ఇబ్బందులు పడుతుండాగా మోత్కూర్ మండలం కాలంవారిభావి సదర్శపురం కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రామ్ రెడ్డి గారు సహృదయంతో స్వాతి (లీతీతి) పై చదువులకై 30,000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసారు అదే విధంగా మును ముందు కూడా సహకరిస్తా హామీ ఇచ్చారు

# తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ను సన్మానించిన కాలనీవాసులు...

. ఆలేరు జనవరి 27 ప్రభాతవార్త

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు తాజా మాజీ కౌన్సిలర్ చింతలపణి సునీత శ్రీనివాస్ రెడ్డిని సోమవారం వార్డు పరిధిలోని గణేష్ నగర్ కమిటీ సభ్యులు ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దూలకొండ లాస్య కృష్ణ, శ్రీలత, రోజా, నాగమ్మ, దారపు శంకర్, ఎండి బాబా, టి యాదగిరి, బి రమేష్, మద్దెల తిరుపతి, భాను, కే రాకేష్, బి కృష్ణ, డి శివ, జి తరుణ్, ఎన్ రాజు, ఎస్ సాయి తో పాటు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ అధ్యక్షునిగా తుంగ వేణు ఎన్నిక

రాజాపేట జనవరి 27 ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ యూత్ అశోషియేషన్ యూత్ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు . సోమవారం వారు వివరాలు చెప్పారు. యూత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు తుంగ వేణు, కార్యనిర్వాహక అధ్యక్షుడు తుంగ అక్షయ్ కుమార్, ఉపాధ్యక్షుడు గొర్ల శ్రీకాంత్ కోశాధికారి ఎడ్ల సాగర్ కార్యవర్గ సభ్యులు కోకట్ల కర్ణకర్ , తుంగ స్వామి లను సన్మానించి అభినందించారు, ఈ కార్యక్రమంలో తుంగ రవీందర్ ,పులి నవీన్ , కుడుదుల రాజు , బందేల ప్రవీణ్, బందేల ప్రశాంత్ ,తుంగ సతీష్ ,తుంగ కర్ణకర్ , తుంగ వంశి ,తుంగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ అధ్యక్షునిగా తుంగ వేణు ఎన్నిక

రాజాపేట జనవరి 27 ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ యూత్ అశోషియేషన్ యూత్ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు . సోమవారం వారు వివరాలు చెప్పారు. యూత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు తుంగ వేణు, కార్యనిర్వాహక అధ్యక్షుడు తుంగ అక్షయ్ కుమార్, ఉపాధ్యక్షుడు గొర్ల శ్రీకాంత్ కోశాధికారి ఎడ్ల సాగర్ కార్యవర్గ సభ్యులు కోకట్ల కర్ణకర్ , తుంగ స్వామి లను సన్మానించి అభినందించారు, ఈ కార్యక్రమంలో తుంగ రవీందర్ ,పులి నవీన్ , కుడుదుల రాజు , బందేల ప్రవీణ్, బందేల ప్రశాంత్ ,తుంగ సతీష్ ,తుంగ కర్ణకర్ , తుంగ వంశి ,తుంగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 27

.మండల కేంద్రం లోని ఎస్ కే టి ఫంక్షన్ హాల్ నందు అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ ఆద్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశనికి హాజరైన భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో అర్హులకు న్యాయంచేయకుంటే పోరాటమే, ప్రజా పాలన గ్రామసభ దరఖాస్తుల స్వీకరణ కేవలం ప్రజలను ముంచటం కోసమే అని అన్నారు

## పద్మశాలి సంఘం
# నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*రామన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త*

రామన్నపేట పట్టణ పద్మశాలి సంఘం 2025 నూతన క్యాలెండర్ ను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘం సభ్యులు సంఘటితమై ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలని, సంఘం స్వప్రయోజనాలను కాపాడుకుంటూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణ్,



కొండా లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ చైర్మన్ సంగిశెట్టి సుదర్శన్, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్, టెరి కాటన్ సొసైటీ అధ్యక్షులు జెల్ల వెంకటేష్, వనం విట్టల్, సంఘం సహాయ కార్యదర్శి పెండెం లక్ష్మీనారాయణ, నాయకులు కైరంకొండ నందు, గంజి చంద్రయ్య, బూరుగు వెంకటేష్, యువజన నాయకులు రాపోలు రాజశేఖర్ తదితరులు ఉన్నారు

# విద్యార్థులకు టీషర్ట్ యూనిఫామ్ బహుకరణ

*ఆత్మకూరు(ఎం) జనవరి 27 ప్రభాతవార్త:*



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని కూరెళ్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త తౌర్ర విష్ణు హాజరై విద్యార్థులు దేశభక్తిపై దృష్టి సారించే ప్రసంగాలు,నృత్యాలు వంటి ప్రదర్శనలకు ఆకర్షితులై రూ.5000 వేల విలువైన టీషర్ట్ యూనిఫామ్ లను విద్యార్థిని,విద్యార్థులకు సోమవారం అందజేశారు.అదే విధంగా కూరెళ్ల స్పెషల్ ఆఫీసర్ సంతోష్ కుమార్,కూరెళ్ళ ఉప్పలయ్య, ఉప్పల మచ్చ గిరి,గడ్డం అశోక్ లు విద్యార్థులకు రూ.5000 వేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు.దాతలకు పాఠశాల యాజమాన్యం తరపున హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దామోదర్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గడ్డం అశోక్, ఏ ఏ పి సి చైర్మన్లు రాములమ్మ,భారతమ్మ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దామోదర్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ , మోనిక,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన నాయకులు

*ఆత్మకూర్(ఎం) జనవరి 27 ప్రభాతవార్త:*

మండలంలోని పల్లెర్ల గ్రామంలో సిపిఎం పార్టీ కార్యాలయానికి భూమి పూజ చేసి సిపిఎం పార్టీ నాయకులు సోమవారం ముగ్గు పోశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గుణవేణి స్వామి మాట్లాడుతూ సిపిఎం పార్టీ కార్యాలయం కోసం ఎంతో కష్టపడి శ్రమించి ఈరోజు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఎన్నో ఏండ్ల కల నెరవేరిందన్ని,పేద ప్రజల హక్కుల కోసం కొట్లాడే ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ బాలపేతానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం,ఉపకార కార్యదర్శి ఎస్కె హమీద్, తాజా మాజీ సర్పంచ్ నాయిని



నర్సింహా రెడ్డి,సిపిఎం పార్టీ నాయకులు,గోపాల్ రెడ్డి,రామ్ రెడ్డి యాదిరెడ్డి,కృష్ణారెడ్డి, ఎస్కె హైమద్ రాజిరెడ్డి వీరయ్య,గోపాల్ నర్సయ్య,స్వామి,శ్రీను,ఉమేష్,సంఘపాక స్వామి,రామ్మోహన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి,శ్యామల,నర్సింహా,సోమేష్ ఎల్లయ్య,సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమను నిర్వీర్యం చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం



*మోత్కూర్ జనవరి 27 ప్రభాతవార్త*

. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి అనుసంధానంగా ఉన్న పాడి పరిశ్రమను నిర్వీర్యం చేయడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష నర్సింహారెడ్డి తీవ్రంగా విమర్శించారు సోమవారం ఆయన మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ మదర్ డైరీ ఆస్తులు నామి పాడి పరిశ్రమ నిర్వీర్యం చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధించిన హెరిటేజ్ కాపాడడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు. మీరెన్ని కుట్రలుపన్నినా మదర్ డైరి ఆస్తులను సెంట్ కూడా అమ్మనివ్వమని అన్నారు.. ప్రజాపాలన. రైతుప్రభుత్వం అంటే ప్రజల ఆస్తులను అమ్మడమాఅని ప్రశ్నించారు. చిట్యాలలో అమ్ముడం స్టాట్ చేస్తే మదర్ డైరి ఆస్తులనుమొత్తం అమ్మడం ఖాయమన్నారు. అమ్మడంలో కాంగ్రెస్ నాయకుల కుట్రదాగిఉన్నదని. మదర్ డైరి భూమిని కొందరుస్వార్ధపరులు రియల్ ఎస్టేట్ గా మార్చాలని చూస్తున్నారు అన్నారు డైరి సంస్థ ఒకరిచేతుల్లో కీలుబొమ్మగా మారిందిఅన్నారు.అదే విందంగా రేపు నల్లగొండలో జరిగే రైతుధర్నాను విజయవంతం చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి. మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శ్రీను. రైతుబంధ్ మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు. జిల్లానాయకులు మర్రిఅనిల్. మున్సిపాలిటీ కార్యదర్శి గజ్జి మల్లేష్. విద్యాసాగర్. గనగాని రాజేష్. మెరుగు యాదగిరి.చేతరాశి వెంకన్న. నేర్లకంటి మచ్చగిరి.దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ నాయకుడు శేషయ్యకు ఘన నివాళి

*మోత్కూర్ జనవరి 27 ప్రభాతవార్త*

బారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు మోత్కూరు పట్టణానికి చెందిన బయ్యని శేషయ్య గారి తొమ్మిదవ వర్ధంతిని మోత్కూరు పట్టణంలోని కేఆర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి గారు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య గారు పాల్గొని వారు మాట్లాడుతూ బయని శేషయ్య గారు నిరుపేద కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితుడై మోత్కూరు పట్టణంలో మంచి నాయకుడిగా గుర్తింపు పొందినాడని మంచి బుర్రకథలు చెబుతూ ప్రజలను చైతన్యపరిచే వాడని మంచి గాయకునిగా పేరుందినాడని గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా ఆ సమస్యను పరిష్కరించేవాడని పార్టీ పట్ల క్రమశిక్షణతో ఉండేవాడని శేషయ్య మరణం పార్టీకి తీరని లోటు అని వారి ఆశయ సాధన కోసం



మనమంతా కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనెపు వెంకట్ పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్ సీనియర్ నాయకులు తాడూరు లక్ష్మీ నరసయ్య ఏఐటియుసి మండల కార్యదర్శి జంగా నరసయ్య ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్షులు గొలుసుల యాదగిరి బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు పెండెం వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జిట్టా రాములు ఏఐటీసీ ఆటో యూనియన్ పట్టణ నాయకులు బోయిన ఉప్పలయ్య సివిల్ సప్లై యూనియన్ పట్టన అధ్యక్షులుపురుగుల రవి పురుగుల రమేష్ గొడుగు శ్రీను కడమంచి భాష తదితరులు పాల్గొన్నారు

# రైళ్లను ఆపాలని రైల్వే అడిషనల్ జనరల్ మేనేజర్ కు వినతి

*రామన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఉన్న రైల్వే స్టేషన్లో మిర్యాలగూడ డెమో, నారాయణాద్రి, ఫలక్నామా రైళ్లను నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం సికింద్రాబాద్ లోని రైల్వే నిలయంలో రైల్వే అడిషనల్ జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ కు మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటీవల భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అలాగే స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం గారికి వినతి పత్రాలు అందించగా వారు చేసిన సిఫార్సు లేఖలను సంబంధిత అధికారి నీరజ్ అగర్వాల్ కు అందించినట్లు తెలిపారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన అధికారి రైల్వే మంత్రిత్వ శాఖకు, రైల్వే బోర్డు కు పంపించి సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపినట్లు చంద్రశేఖర్ తెలిపారు

# పేలపుడి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బహుకరణ

*మోత్కూర్ జనవరి 27 ప్రభాతవార*



_ మోత్కూర్ మండలంలోని పొడిచేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న 1 వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు,అంగన్వాడీ పిల్లలకు పలకలు గణతంత్ర దినోత్సవ సందర్భంగా పేలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పెన్నులు పరీక్ష ప్యాడ్లు నోట్ పుస్తకాలు బహుకరించారు. ఈ ట్రస్టు కు అన్ని విధాలుగా సహకరిస్తున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త పేలపూడి డా.పిచ్చయ్య చౌదరి అందిస్తున్న సహకారానికి గ్రామ ప్రజలకు తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, భిక్షం, పేలపూడి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పేలపూడి మధు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, నాయకులు దీటి సందీప్, వంగాల రామ్మోహన్, సింగల్ విండో డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, కప్పె మల్లేష్,దేండే మల్లేష్, యాదగిరి,బండ రామనర్సయ్య, నర్రె సురేష్, రమేష్ పర్వతం షణ్ముఖ చారి, దీటీ రాఘవేందర్. తదితరులు పాల్గొన్నారు

# ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసిన వేముల కావ్య జ్ఞాపకార్థం శ్రీ సార్గమ్మ గణేష్ కమిటీ

*రాజాపేట, జనవరి 27 ప్రభాతవార్త*

అంబేద్కర్ ఆశయాలు సాధించాలనిశ్రీ సర్గమ్మ గణేష్ యువ జన సంగం అధ్యక్షులు దొంకె న పాండు నమిల ప్రాథమిక పాఠశాల ప్రాధానోపాధ్యాయులు నమిలభరత్ కుమార్ లు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో 76 వ గనతంత్ర దినోత్సవ కార్యక్రమం లో భాగంగా త్రివర్ణ పతాకావిష్కరణ అనంతరం ముఖ్య అతిథి గా శ్రీ సార్గమ్మ గణేష్ యువజన సంఘం అధ్యక్షులు దొంకేన పాండు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్ మార్చి నవ సమాజ నిర్మాతలని అన్నారు. వేముల కావ్య జ్ఞాపకార్థ విద్యార్థులకు సుమారు 5000 రూపాయలు విలువైన ప్లేట్స్,,గ్లాస్సులు. పరీక్ష ప్యాడ్స్ బహుకరించడం జరిగింది. పోటీలలో , సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు స్వీట్లు పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్,మమత, రజిత. యువజన సంఘ సభ్యులు సిల్వేరు. శేఖర్, గుజ్జ రాజు, బత్తిని సుధాకర్, దొంకెన లోకేష్,వేముల రవి, ఆరె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

*ఆలేరు జనవరి 27 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని అర్హులైన ప్రతిలబ్ధిదారుకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం ఆలేరు పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ ఆవరణం లో నియోజకవర్గం స్థాయి 8 మండలాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ 220, కళ్యాణ లక్ష్మి 121 లబ్ధిదారులకు హాజరై , చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం ఏ ఎజజ్, కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, ఏ ఎం సీ



డైరెక్టర్ సముద్రాల సత్యం, తుంగ కుమార్, పిక్క శ్రీనివాస్, జహంగీర్, పర్రె రమేష్, సుంకరి విక్రమ్, గందమాల నవీన్, కాసుల భాస్కర్, పర్శి నరేష్, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు మహేష్, ఉట్కూరి సురేష్, ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. జనవరి 27 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల కార్మికులకు అడ్డాగా మారిన లోతుకుంట్ల మోడల్ స్కూల్

**బాల కార్మికులకు అడ్డాగా మారిన లోతుకుంట్ల మోడల్ స్కూల్**

**విద్యార్థులతో భవనాలకు పెయింటింగ్ వేయిస్తూ**

**కార్మికులుగామారుస్తున్న వైనం**

**ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం**

**మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలి ప్రవర్తనపై తీవ్ర ఆరోపణలు**

*వలిగొండ, జనవరి 27 ప్రభాతవార్త*



కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసి కెజి నుంచి పీజి వరకు ఉన్నతమైన నాణ్యమైన విద్యను అందించేందుకు ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయి స్తుంది. కానీ కొంత మంది కాసులకు కక్కుర్తి పడిన ప్రభుత్వ ఉపాధా ్యయులు బడీడు పిల్లలను బడిలో చేర్పించి భావి భారత పౌరులుగా తీరి ్చదిద్దాల్సి న ఉపాధ్యాయులే నేడు చిన్నారుల చేత బాల కార్మికులుగా మార్చి పాఠశాల భవనాలకు పెయింట్ వేయించిన సంఘటన వలిగొండ మండలం లోతుకుంట గ్రామంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో చోటు చేసుకుంది. ఇదే పాఠశాలకు చెందిన ప్రధానోపా ధ్యాయురాలు రహీసున్నీసాబేగం అసభ్యకరంగా ప్రవర్తించడం, చిన్నారుల పట్ల చిరాకుగా ఉంటూ గత డిసెంబర్ మాసంలో అల్పాహారం తింటున్న విద్యార్థినీలపై అకారణంగా సన్నటి ప్లాస్టిక్ పైపుతో కొట్టడంతో 8వ





తరగతి చదువుతున్న గోగు అఖిల, కొరబోయిన లక్షితలు ఇద్దరు అమ్మాయిలు తీవ్రంగా గాయపడిన సంఘనలు పాఠకులకు తెలిసిన విషమే. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా మౌళిక సదుపాయాలను కల్పించి మెరుగైన అనుభం కలిగిన నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందని ఆశపడి పేద, మద్య తరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు ప్రభుత్వ బడులకు పంపితే వారికి మెరుగైన విద్యను అందించాల్సింది పోయి బాల కార్మికులుగా తర్ఫీదు ఇవ్వడమేమిటని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని ఉపాధ్యాయులే నీరుగార్చుతున్నారని, కాసులకు కక్కుర్తి పడిన కొంత మంది ఉపాధ్యాయులు కూలీలతో చేయించాల్సిన పనులను సైతం పాఠశాలో గల విద్యార్థులతో చేయించడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇదంతా జరుగుతుందని, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రేస్ పార్టీ రైతులకు చెప్పిన ఎన్నికల హామీలు నెరవేర్చాలి

*మాజీ జెడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి*

హుజూర్ నగర్ రూరల్, జనవరి27, ప్రభాతవార్త: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఎన్నికలలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నం దుకు నిరసనగా ఈ నెల 28 న నల్లగొండ జిల్లా కేంద్రంలో ని క్లాక్ టవర్ వద్ద బిఆర్ ఎస్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రైతు ధర్నా కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి , బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కొప్పుల సైదిరెడ్డి కోరారు. సోమవారం అమరవరంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రేస్ రైతుల కోసం ప్రకటించిన మేనిఫెస్టో ను అమలు చేయకుండా వారిని మోసం చేసిందని... పార్టీ అధికారంలో రావడంకోసం అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ,కౌలు రైతులను, వ్యవసాయ కూలీలను దరఖాస్తుల పేరుతో మోసం చేస్తుందన్నారు. సర్వేలు ,గ్రామ సభల పేరుతో కాలయాపన చేస్తూ రైతుల ఆత్మహత్యలకు రేవంత్ ప్రభుత్వం కారణమవుతుందని మండిపడ్డారు . బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ మంత్రి సూర్యాపేట ఎంఎల్ఏ గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే రైతు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రైతుల పక్షాన పోరాడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై కాంగ్రేస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తుందని విమర్శించారు . ధర్నా కార్యక్రమానికి హుజూర్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా అధిక సంఖ్యలో రైతాంగం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .



# బ్యాంక్ అధికారులతో పోలీస్ సమీక్ష

**బ్యాంక్ అధికారులతో పోలీస్ సమీ సైబర్ నేరాలు,**

**ఖాతాదారుల నగదు దొంగతనాల పై జాగ్రత్త లపై అవగాహన**

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 27, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణము లోని ప్రభుత్వ ప్రైవేటు బ్యాంక్ మేనేజ ర్లు, అధికారులతో హుజూర్ నగ ర్ ఎస్సై జి ముత్తయ్య సోమవా రం పోలీస్ కార్యాలయంలో సమీ క్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహిం చినట్లు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, అటెన్షన్ డైవర్షన్ కేసుల గురించి బ్యాంకు అధికారులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సూచనలు తెలిపారు. అలాగే బ్యాంక్ ఆవరణంలో సైబర్ మో సాల గురించి ఫ్లెక్సీ లను, మంచి కండిషన్ లో ఉన్న సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని వారి కి ఆదేశించారు. బ్యాంకుల నుంచి ఎక్కువ మొత్తంలో డబ్బులు డ్రా చేసి తీసుకెళ్లే వ్యక్తులకు భద్రత గురించి వివరించాలని కోరారు. అంతేకాకుండా బ్యాంకు ఆవరణ లో సెక్యూరిటీ గార్డు ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు



బ్యాంకుల వద్ద పార్కింగ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు అనంతరం పట్టణంలో ప్రధాన వీధుల వద్ద రోడ్డుభద్రత విషయం పై వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహన దారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేవారు సీటు బెల్టులు పెట్టుకో వాలని సూచించారు. అలాగే వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు

# మందకృష్ణచిత్రపటానికిపాలాభిషేకం

*నేరేడుచర్ల జనవరి 27 ప్రభాతవార్త*

సామాజిక న్యాయ పోరాట యోధుడు మహాజన నేత గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసిఎబిసిడి వర్గీకరణ సాధించబోయే మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ గౌరవ పురస్కారం రావడం పట్ల సోమవారం నేరడుచర్ల లోని ప్రధాన కుడలి వద్ద ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య ఎంఎస్ పి జిల్లా నాయకులు ఎడవల్లి చంద్రయ్య నేరేడుచర్ల ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ , ఎమ్ ఆర్.పిఎస్ పట్టణ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాజీ సర్పంచ్ పల్లెపంగా నాగరాజు మాజీ కౌన్సిలర్ రణ పంగనాగయ్య అమరారపు భరత్ మార్కెట్ డైరెక్టర్ మచ్చ శీను ఎమ్ అర్ పి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షుడు వడ్లమూడి ఉపేందర్ దూరపల్లి వెంకటేశ్వర్లు మంద నాగయ్య ఒగ్గు వీరబాబు మిడతపల్లి శీను రాపోలు పాల్వాయి ఉదయ్ గోపి అబ్రహం ఇరుగు రవి కోట లక్ష్మయ్య నగరికంటి రామకృష్ణ రాపో వెంకన్న నందిపాటి హిందూజ ఇంజమూరి నాగేష్ ఇంజమూరి వెంకన్న పోతుగంటి మధు రాపోల్ నవీన్ జిలకర రామస్వామి నాగార్జున సైదులు ఊటుకూరు సైదులు తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్లకు శంకుస్థాపన

*చింతలపాలెం (ప్రభాత వార్త) జనవరి 2 :*

మండల పరిధిలోనీ తమ్మవరం , చింత్రియాల గ్రామాల్లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ నుండి మంజూరైన లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే అది ఉత్తమ్ కుమార్ రెడ్డి తోనే సాధ్యం అన్నారు.. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ గోపి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం వెంకటరెడ్డి, గడ్డం నర్సిరెడ్డి, అంజి, రాంబాబు యాదవ్, కిష్టాపురం గోవిందరెడ్డి, బేత వెంకటరెడ్డి, డాక్టర్ ఖాసిం, సిర్రా సైదులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

